LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,105 | పేజీలు -12 | బుధవారం - 11 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు పరువునష్టం దావా వేసిన అసోం సీఎం



హిమంత, ఆయన కుటుంబం 12 వందల ఎకరాల భూమిని ఆక్రమించారన్న కాంగ్రెస్ నేతలు తన పరువుకు భంగం కలిగించే ఆరోపణలు చేశారన్న హిమంత

2లో



2లో

## సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

- రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించకుండా వేదనకు గురి చేయడం సరికాదన్న బండి సంజయ్
- ప్రభుత్వం కారణంగా 61 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృత్యు ఒడికి చేరుకున్నారని ఆవేదన
- హైదరాబాద్ నడిబొడ్డున ఆందోళన, దీక్ష చేస్తామని హెచ్చరిక

# కల్వకుంట్ల కవిత సమస్య వారి అంతర్గత కుటుంబ సమస్య

### ఫోన్ ట్యాపింగ్ కేసులో జైలుకెళ్లడానికి కేటీఆర్, హరీశ్ పోటీ పడుతున్నారు

- ★ పలు రాష్ట్రాల్లోని రాజకీయ కుటుంబాల్లో సమస్యలుంటే వాటన్నింటికీ నేను బాధ్యుడినా
- ★ జన గణన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన
- ★ జమిలి ఎన్నికలు, మహిళా రిజర్వేషన్ల అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది
- ★ 2029లో అసెంబ్లీ ఎన్నికలు!
- ★ 2028 అక్టోబర్‌లో జరిగే అవకాశం లేదు
- ★ ప్రోరేటాతో లోక్‌సభ స్థానాలు పెంచితే అన్యాయమే..
- ★ ప్రస్తుతం ఉన్న మాదిరిగానే సీట్ల పెంపు ఉండాలి తప్ప మార్చకూడదు



హైదరాబాద్: కల్వకుంట్ల కవిత సమస్య వారి అంతర్గత కుటుంబ సమస్య అని సీఎం వ్యాఖ్యానించారు. కవిత వెనుక తానున్నానన్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పలు రాష్ట్రాల్లోని రాజకీయ కుటుంబాల్లో సమస్యలుంటే వాటన్నింటికీ నేను బాధ్యుడినా అని ప్రశ్నించారు. అధికారం ఉన్నంతవరకు కవిత, అందరూ కలిసే ఉన్నారుగా అని వ్యాఖ్యానించారు. మిగతా.. 2లో



## ఢిల్లీలో సీఎం చంద్రబాబు.. ఏపీ ప్రాజెక్టులపై కేంద్ర జలశక్తి మంత్రితో కీలక భేటీ

- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు సమావేశం
- పోలవరం ప్రాజెక్టుకు నిధులు, అనుమతులపై ప్రధానంగా చర్చ
- అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కారానికి చొరవ చూపాలని వినతి
- పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు సాయం అందించాలి
- ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపుపై ఏపీ అభ్యంతరాలను వినిపించిన చంద్రబాబు

అమరావతి: సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక జలవనరుల అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించారు. మంగళవారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌తో ఆయన సమావేశమై, రాష్ట్రంలోని పలు సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు, ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల భవిష్యత్తు, తాగునీటి భద్రతకు ఈ ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమని ఆయన కేంద్ర మంత్రికి సవివరంగా మిగతా.. 2లో

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక.. 53 మంది మృతి



2లో

- లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా
- 55 మంది వలసదారులలో 53 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు పసిపిల్లలు కూడా ఉన్నట్లు వెల్లడి
- ఈ ఏడాది మధ్యధరా సముద్రంలో 500 మంది మరణించినట్లు ఐఓఎం అంచనా

## రూ.3.25 లక్షల కోట్ల మెగా డీల్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్!

వాయుసేనకు 114 కొత్త రఫేల్స్...

- భారత వాయుసేన కోసం 114 రఫేల్ జెట్ల కొనుగోలుకు రంగం సిద్ధం
- రూ.3.25 లక్షల కోట్ల విలువైన ఈ ఒప్పందానికి త్వరలో రక్షణ శాఖ ఆమోదం



2లో

హైదరాబాద్: భారత వాయుసేన అమ్ములపొదిని మరింత పదును పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంఆర్‌ఎఫ్‌ఏ) కార్యక్రమంలో

## అప్పులు, అవినీతి, కక్ష సాధింపుల్లోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉంది

### ఆ భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం

- ★ చంద్రబాబు ప్రభుత్వం జీఎస్‌డీపీపై తప్పుడు లెక్కలు చెబుతోంది
- ★ 11.75 శాతం వృద్ధి అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది



తాడేపల్లి: చంద్రబాబు ప్రభుత్వంలో పబ్లిసిటీ ఎక్కువ, పనితీరు తక్కువ అంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. చంద్రబాబు తప్పుడు లెక్కలపై వైఎస్ జగన్ ఫైరయ్యారు. రాష్ట్రంలో పన్నుల రాబడి, ఆర్థిక స్థితిగతులపై మిగతా.. 2లో

## నక్సలిజంతో ఏ సమాజమూ బాగుపడలేదు

- మిగిలిన మావోయిస్టులూ లొంగిపోవాలి
- నక్సలిజాన్ని మార్చి 31 నాటికి దేశం నుంచి పూర్తిగా తుడిచిపెట్టేస్తాం
- వారికి గౌరవప్రదమైన పునరావాసం కల్పిస్తాం
- కాదని ఇంకా ఆయుధాలతో విధ్వంసం సృష్టిస్తామంటే మాత్రం తాము ఆయుధాలతోనే గట్టిగా బదులిస్తాం



జగదల్‌పూర్ (ఛత్తీస్‌గఢ్): నక్సలిజం వల్ల ఏ సమాజం బాగుపడలేదని, అది ఉన్న చోటల్లా విధ్వంసమే జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నక్సలిజాన్ని మార్చి 31 నాటికి దేశం నుంచి పూర్తిగా తుడిచిపెట్టేస్తామని మిగతా.. 2లో

## 'అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు ఎందుకు డిమాండ్ చేయరు?'



- కృష్ణా నది జలాలను ఆంధ్రప్రదేశ్ అప్పనంగా తీసుకొని పోతుంది
- రేవంత్‌రెడ్డి జూబ్లిహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని కళ్లప్పగించి చూస్తున్నాడు
- కృష్ణా జలాల 664 టీఎంసీలను , 80 శాతం ఆంధ్రప్రదేశ్ వాడుకుంది
- రాష్ట్ర హక్కులను సీఎం రేవంత్‌రెడ్డి కాపాడాలని, ఈఎన్‌సీ పోస్టుల భర్తీపై సైతం సర్కార్ నిర్లక్ష్యంగా ఉంది

హైదరాబాద్: కృష్ణా నది జలాలను ఆంధ్రప్రదేశ్ అప్పనంగా తీసుకొని పోతుంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లిహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని కళ్లప్పగించి చూస్తున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. (మంగళవారం, ఫిబ్రవరి 10వ తేదీ) తెలంగాణ భవన్ నుంచి మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు.. కృష్ణా జలాల 664 టీఎంసీలను , 80 శాతం ఆంధ్రప్రదేశ్ వాడుకుందని తెలంగాణ ఈఎన్‌సీ.. కేఆర్ఎంబీకి లేఖ రాశారని, మరి ఏపీ ప్రభుత్వం మిగతా.. 2లో

# అమిత్‌షా, నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ..

### రాజధానికి చట్టబద్ధతపై చర్చ!





దిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో.. దానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిసింది. బడ్జెట్ రెండో దశ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అమిత్‌షాను సీఎం కోరినట్లు సమాచారం. దీంతో పాటు రాష్ట్రానికి చెందిన మరికొన్ని అంశాలపైనా కేంద్ర హోంమంత్రితో సీఎం చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది.

### నిర్మలా సీతారామన్‌తో సమావేశం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలపై ఆమెతో చర్చించారు. సీఎం వెంట రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు

## కేంద్ర సహకారంతో వ్యవసాయాన్ని మరో స్థాయికి తీసుకెళతాం



2లో

- వ్యవసాయాన్ని మరో స్థాయికి తీసుకెళ్లేందుకు సలహాలు కోరానన్న సీఎం
- దేశ వ్యవసాయ జీడీపీలో ఏపీ వాటా దాదాపు 10 శాతం అని వెల్లడి
- ఏపీ అవసరాలకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కేంద్రమంత్రి ఆదేశం
- చంద్రబాబు నాయకత్వంలో ఏపీ హార్టికల్చర్ హబ్‌గా మారిందన్న శివరాజ్ సింగ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని మరో ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కేంద్రం మార్గనిర్దేశం చేయాలని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర వ్యవసాయ, మిగతా.. 2లో

## మహదేవప్పది ఆత్మహత్య కాదు... కాంగ్రెస్ చేసిన హత్య



- మక్తల్ మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులు వచ్చాయన్న సంజయ్
- బీజేపీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్న కేంద్ర మంత్రి

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధాన పార్టీలన్నీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. మహదేవప్ప ఆత్మహత్యపై మిగతా.. 2లో

## తమిళనాట మళ్లీ 'చిన్నమ్మ' సందడి..
# జయలలిత జయంతినాడు కీలక ప్రకటన

తమిళనాడు : తమిళనాడు రాజకీయాల్లో తన ప్రాబల్యాన్ని మరోసారి నిరూపించుకునేందుకు దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వి.కె. శశికళ సిద్ధమవుతున్నారు. 2026లో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపిక చేసిన నియోజకవర్గాల్లో తన అభ్యర్థులను బరిలోకి దింపాలని ఆమె నిర్ణయించారు. తమిళ రాజకీయాల్లో కొన్నేళ్లుగా ప్రాధాన్యం కోల్పోయిన ఆమె ఈ చర్య ద్వారా తిరిగి క్రియాశీలక శక్తిగా ఎదగాలని ప్రయత్నిస్తున్నారు. శశికళ వర్గీయుల సమాచారం ప్రకారం ముఖ్యంగా దక్షిణ జిల్లాలు, తేవర్ సామాజికవర్గం బలంగా ఉన్న ప్రాంతాల్లో తన పట్టును పరీక్షించుకోవాలని ఆమె భావిస్తున్నారు. తన సోదరుడు వి.కె. దివాకరన్ 2018లో స్థాపించిన 'అన్నా ద్రావిడర్ కళగం' పార్టీ తరపున ఈ అభ్యర్థులు పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అందులో భాగంగా ఫిబ్రవరి రెండో వారంలో కళ్లకురిచ్చి జిల్లాలో ఓ బహిరంగ సభను నిర్వహించి, కార్యకర్తలను సమీకరించాలని యోచిస్తున్నారు. తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణపై జయలలిత జయంతి అయిన ఫిబ్రవరి 24న శశికళ అధికారిక ప్రకటన చేయనున్నారు. జయలలిత వారసత్వాన్ని గుర్తుచేస్తూ అన్నాడీఎంకే క్యాడర్‌ను ఆకట్టుకునేందుకే ఈ తేదీని ఎంచుకున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. జయలలిత మరణానంతరం అన్నాడీఎంకే తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శశికళ, ఆస్తుల కేసులో జైలుకు వెళ్లడంతో పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆమెను తిరిగి పార్టీలోకి చేర్చుకునే ప్రసక్తే లేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి అప్పట్లో స్పష్టం చేశారు. అటు మేనల్లుడు టీటీవీ దినకరన్‌తోనూ ఆమెకు సత్సంబంధాలు లేవు. అన్నాడీఎంకే లేదా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏతో పొత్తు ప్రయత్నాలు విఫలం కావడంతో, సొంతంగా బరిలోకి దిగి తన బలాన్ని తేల్చుకోవాలని శశికళ నిర్ణయించుకున్నారు.

## పాకిస్థాన్‌లో తీవ్ర ఉద్యోగ సంక్షోభం..
# 21 ఏళ్ల గరిష్ఠానికి నిరుద్యోగం!

ఢిల్లీ: పాకిస్థాన్ ప్రభుత్వం తాము దేశంలో ఆర్థిక స్థిరత్వం సాధించామని గొప్పగా చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయి వాస్తవాలు పూర్తి భిన్నంగా ఉన్నాయి. దేశంలో నిరుద్యోగం తీవ్రస్థాయికి చేరింది. లక్షలాది మంది పాకిస్థానీలకు ప్రభుత్వం చెబుతున్న 'ఆర్థిక స్థిరత్వం' అనేది ఉపాధినివ్వని ఓ పనికిరాని మాటగానే మిగిలిపోయిందని పాకిస్థానీ మీడియా కథనం ఒకటి వెల్లడించింది. 'ది న్యూస్ ఇంటర్నేషనల్' పత్రిక కథనం ప్రకారం.. 2025 లేబర్ ఫోర్స్ సర్వే భయంకరమైన వాస్తవాలను బయటపెట్టింది. దేశంలో నిరుద్యోగిత రేటు 7.1 శాతానికి పెరిగింది. ఇది గడిచిన 21 ఏళ్లలో అత్యధికం. ఈ గణాంకాలు ప్రభుత్వ విజయవాదానికి కళ్లెం వేస్తున్నప్పటికీ, అధికారిక ప్రకటనల్లో దీని ప్రస్తావనే లేకుండా పోయింది. ఉద్యోగాలు దొరక్క ప్రజలు పడుతున్న ఇబ్బందులు, నిత్యావసరాలు తగ్గించుకుంటున్న కుటుంబాలు, అవకాశాల్లేక ఆశలు కోల్పోతున్న యువత రూపంలో ఈ సంక్షోభం ప్రతిరోజూ కనిపిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ రాబోయే పదేళ్లలో 3 కోట్ల ఉద్యోగాలను సృష్టించాల్సి ఉంటుందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా చేసిన హెచ్చరిక ప్రాధాన్యత సంతరించుకుంది. ఏటా దాదాపు 30 లక్షల మంది యువత ఉద్యోగ మార్కెట్లోకి ప్రవేశిస్తున్న తరుణంలో వారికి ఉపాధి కల్పించడం ప్రభుత్వానికి పెను సవాలుగా మారింది. ఈ సంక్షోభానికి నిదర్శనంగా, 2025లో రికార్డు స్థాయిలో దాదాపు 4,000 మంది డాక్టర్లు దేశం విడిచి వెళ్లిపోయారు. వృత్తిపరమైన గౌరవం, ఆర్థిక భద్రత లేకపోవడమే ఇందుకు కారణం. ఉద్యోగాల కల్పన కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడటం కూడా సమస్యను జటిలం చేస్తోంది. ఫ్యాక్టరీలు మూతపడుతుండటం, తయారీదారులు విదేశాలకు తరలిపోతుండటంతో ఆ రంగం కూడా తీవ్ర ఒత్తిడిలో ఉంది. కేవలం లెక్కల్లో స్థిరత్వం చూపిస్తూ, క్షేత్రస్థాయిలో ఉత్పత్తి సామర్థ్యం దెబ్బతింటే ఆ స్థిరత్వం వల్ల ప్రయోజనం ఏంటని సదరు కథనం ప్రశ్నించింది.

## పంజాబ్‌లో 'రిమోట్ కంట్రోల్' హత్యలు..
# విదేశాల నుంచి హత్యలకు స్కెచ్

పంజాబ్: పంజాబ్‌లో 'రిమోట్ కంట్రోల్ హత్యలు' భద్రతా వర్గాలకు పెను సవాలుగా మారాయి. విదేశాల్లో తలదాచుకుంటున్న నేరగాళ్లు.. స్థానిక ముఠాల ద్వారా హత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత లక్కీ ఒబెరాయ్ హత్య వెనుక కూడా విదేశీ గ్యాంగ్‌స్టర్ల నెట్‌వర్క్ ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు గ్యాంగ్‌స్టర్లపై ఉక్కుపాదం మోపారు. గత కొన్నేళ్లుగా పంజాబ్‌లో గ్యాంగ్‌స్టర్ల ముఠాలు పెట్రేగిపోతున్నాయి. విదేశాల్లో ఉంటున్న ప్రధాన నేరగాళ్లు, స్థానికంగా యువకులను నియమించుకుని రాజకీయ హత్యలు, బెదిరింపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ ఈ గ్యాంగ్‌స్టర్ల నెట్‌వర్క్‌ను తమకు అనుకూలంగా మార్చుకుంది. ఖలిస్థాన్ అజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు వీరిని వాడుకుంటోంది. దావూద్ ఇబ్రహీంతో గతంలో కుదుర్చుకున్న తరహాలోనే ఈ ముఠాలతోనూ ఐఎస్ఐ ఒప్పందం చేసుకుంది. డ్రగ్స్ ద్వారా వచ్చిన డబ్బులో 40శాతం వాటాను తీసుకుని, ఆ నిధులను ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ గ్యాంగ్‌స్టర్-టెర్రర్ నెట్‌వర్క్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఇప్పటికే విస్తృత దర్యాప్తు చేస్తోంది. ఈ ముఠాలను అణచివేసేందుకు పంజాబ్ పోలీసులు 'ఆపరేషన్ ప్రేయర్-2' చేపట్టారు. 'గ్యాంగ్‌స్టర్లపై వేటు' పేరుతో జరిగిన ఈ ఆపరేషన్‌లో సుమారు 10,000 మంది పోలీసులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్యాంగ్‌స్టర్ల ఇళ్లు, రహస్య స్థావరాలపై ఏకకాలంలో దాడులు చేసి 1,100 మందిని అరెస్ట్ చేశారు. మొదటి దశ ఆపరేషన్‌లో ఇప్పటికే 3,256 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని దాడులు ఉంటాయని స్పష్టం చేశారు. గతేడాది నవంబర్ నుంచి ఈ ఏడాది జనవరి మధ్య రాష్ట్రంలో ఆరు టార్గెటెడ్ హత్యలు జరగడంతో వ్యాపార వర్గాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. శాంతిభద్రతలు క్షీణించాయని ప్రతిపక్షాలు ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, అమెరికా, కెనడా అధికారుల సహాయంతో విదేశాల్లోని సూత్రధారులను పట్టుకునేందుకు ఎన్ఐఏ ప్రయత్నిస్తోందని అధికారులు తెలిపారు.

## చంద్రబాబు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నా

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నిన్న రాత్రి చంద్రబాబు ఢిల్లీకి చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో ఆయనకు పార్టీ ఎంపీలు స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్ పోర్టు లాంజ్ లో ఆయన పార్టీ ఎంపీలతో వివిధ అంశాలపై చర్చించారు. మరోవైపు, అదే సమయంలో ఢిల్లీ ఎయిర్ పోర్టులోనే ఉన్న క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్... ఎయిర్ పోర్టులో చంద్రబాబు ఉన్నారనే విషయం తెలుసుకుని ఆయన వద్దకు వచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇద్దరూ కాసేపు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. అనంతరం చంద్రబాబు ఢిల్లీలోని 1-జన్ పథ్ (తన అధికారిక నివాసం)కు వెళ్లారు. సచిన్ ముంబైకి బయల్దేరారు. చంద్రబాబును కలిసిన విషయాన్ని సచిన్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబును కలవడం గొప్ప అనుభూతి అని సచిన్ అన్నారు. నిన్న రాత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# కొండాపూర్‌లో హైడ్రా కొరడా..
## రూ.700 కోట్ల విలువైన భూమికి రక్షణ

హైదరాబాద్: హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన కొండాపూర్‌లో భారీ భూ కబ్జా యత్నాన్ని హైడ్రా అధికారులు అడ్డుకున్నారు. సుమారు రూ. 700 కోట్ల విలువైన 4 ఎకరాల 'జంగమోని కుంట' చెరువు భూమిని కబ్జాదారుల చెర నుంచి కాపాడారు. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం - మదీనగూడ మార్గంలో ఉన్న ఈ చెరువును కబ్జాదారులు పూర్తిగా మట్టితో నింపి చదును చేశారు. చెరువు ఆనవాళ్లు కూడా లేకుండా చేసి, దాన్ని ప్లాట్లుగా విభజించి అమ్మకానికి సిద్ధం చేశారు. ఇటీవల 'జంగమోని కుంట మాయం' అయిందంటూ పత్రికల్లో వచ్చిన కథనాలతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే స్పందించిన హైడ్రా అధికారులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. చెరువును కబ్జా చేసినట్లు నిర్ధారించుకున్న తర్వాత కఠిన చర్యలు చేపట్టారు. భూ ఆక్రమణకు పాల్పడిన వారిపై రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, చెరువును కాపాడేందుకు హైడ్రా ఆధ్వర్యంలో చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం సరికాదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. పదవీ విరమణ చేసి రెండేళ్లయినా బెనిఫిట్స్ బకాయిలను చెల్లించకపోవడం దుర్మార్గమని అన్నారు. రిటైర్డ్ అయ్యాక ప్రశాంతమైన జీవితాన్ని గడపాల్సిన రిటైర్డ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం మానసిక వేదనకు గురి చేస్తుండటం క్షమించరాని నేరమని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 61 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృత్యు ఒడికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగ విరమణ చేసిన వెంటనే బెనిఫిట్స్ అన్నీ చెల్లించి సగౌరవంగా సన్మానించి పంపించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. తక్షణమే వారి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ నడిబొడ్డున దీక్ష చేస్తామని అన్నారు.

# 'అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు ఎందుకు డిమాండ్ చేయరు?'

మొదటి పేజి తరువాయి

కేఆర్ఎంబీకి లేఖ రాశారని, మరి ఏపీ ప్రభుత్వం 80 శాతం నీళ్ళు వాడుకుంటే , రేవంత్ రెడ్డి , ఉత్తమ్‌లు గాడిద పళ్లు తోముతున్నారా?, 80 శాతం నీళ్ళు వాడుకుంటే, తెలంగాణ ప్రభుత్వం నిద్ర పోతుందా? అని నిలదీశారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని , ఆ కౌన్సిల్ మీటింగ్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని హరీష్ స్పష్టం చేశారు. రాష్ట్ర హక్కులను సీఎం రేవంత్‌రెడ్డి కాపాడాలని, ఈఎన్‌సీ పోస్టుల భర్తీపై సైతం సర్కార్ నిర్లక్ష్యంగా ఉందని హరీష్ మండిపడ్డారు.

## అప్పులు, అవినీతి, కక్ష సాధింపుల్లోనే
# ఏపీ ప్రథమ స్థానంలో ఉంది

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో పన్నుల రాబడి, ఆర్థిక స్థితిగతులపై చంద్రబాబు చేస్తున్న అసత్య ప్రచారంపై ఎక్స్ వేదికగా స్పందించారు. 'పన్నుల రాబడిలో ఏపీ దేశంలోనే 22 వ స్థానానికి పడిపోయింది. రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వ లెక్కలే దీనికి నిదర్శనంగా నిలిచాయి. కాని చంద్రబాబు ప్రభుత్వం కల్పిత జీఎస్‌డీపీ లెక్కలతో ప్రజలను మభ్యపెడుతోంది. రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రజలను భ్రమ కల్పిస్తున్నారు. 2024-25లో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.75% గా ఉందనీ.. జాతీయ వృద్ధిరేటు 9.8% మాత్రమేనని చంద్రబాబు ప్రకటించారు. అలాగే 202526లో రాష్ట్ర వృద్ధి 10.75%గా ఉంటుందనీ..జాతీయ వృద్ధిరేటు 8.0% మాత్రమేనని ప్రకటించారు. దీని ప్రకారం 202324 నుంచి 202425 మధ్య రెండేళ్ల కాలానికి సగటు వార్షిక వృద్ధిరేటు 11.09%గా చూపిస్తోంది. ఈ ఏడాది రాష్ట్రం దేశంలో 3వ స్థానంలో ఉందని కూడా ప్రభుత్వం చెబుతోంది. అయితే ఇవేవీ స్వతంత్ర సంస్థలు విడుదల చేసిన గణాంకాలు కావు. ఇవి పూర్తిగా చంద్రబాబు కార్యాలయంలో తయారుచేసిన అంకెలే. వాటినే వాస్తవాలుగా ప్రచారం చేస్తున్నారు. ఈ గణాంకాలు నిజమైతే, ప్రభుత్వ ఆదాయాల్లోనూ అదే స్థాయి వృద్ధి కనిపించాలి. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి 9 నెలల కాగ్ నివేదికలు చూస్తే వాస్తవ పరిస్థితులు ఎంత భిన్నంగా ఉన్నాయో తెలుస్తుంది. నిజానికి ఈ రెండేళ్ల కాలంలో ప్రభుత్వ పన్ను ఆదాయాల వృద్ధి కేవలం 1.97% మాత్రమే. 11.09% వంటి భారీ జీఎస్‌డీపీ వృద్ధిని చూపిస్తున్న రాష్ట్రం.. పన్ను ఆదాయాల్లో మాత్రం కేవలం 1.97% వృద్ధిని సాధించడం ప్రపంచంలోని ఆర్థిక నిపుణులందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. విజనరీ అని చెప్పుకునే చంద్రబాబు నాయకత్వంలో తయారుచేసిన కల్పిత గణాంకాల వల్లే ఇలాంటి అంకెలు సాధ్యమవుతాయి 23 రాష్ట్రాల్లో పన్ను ఆదాయాల వృద్ధి విషయంలో ఏపీ 22వ స్థానంలో ఉంది. అంటే చివర నుంచి రెండో స్థానంలో ఉంది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయాలు 9.64% పెరగ్గా.. ఏపీ పన్ను ఆదాయాలు మాత్రం 1.97% మాత్రమే పెరిగాయి. అయినప్పటికీ ఏపీ పనితీరు కేంద్ర ప్రభుత్వానికంటే మెరుగైనదట!. చంద్రబాబు ప్రభుత్వంలో ఏపీ ఏదైనా విషయాల్లో మొదటి స్థానం సాధించిందంటే.. అది కేవలం ప్రభుత్వ అప్పులు, అవినీతి, రాజకీయ కక్షసాధింపు చర్యలు, తప్పుడు ప్రచారాల్లోనే' అంటూ దుయ్యబట్టారు.

## ఢిల్లీలో సీఎం చంద్రబాబు..
## ఏపీ ప్రాజెక్టులపై కేంద్ర జలశక్తి
# మంత్రితో కీలక భేటీ

మొదటి పేజి తరువాయి

కేంద్ర మంత్రికి సవివరంగా తెలియజేశారు. భేటీలో ప్రధానంగా రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రాజెక్టు పనులకు ఆటంకంగా ఉన్న "స్టాప్ వర్క్ ఆర్డర్"ను శాశ్వతంగా ఎత్తివేయాలని కోరారు. కుడి, ఎడమ కాలువల సామర్థ్యం పెంపు కారణంగా పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరారు. అలాగే, భూసేకరణ, పునరావాసం వంటి పనులు చేపట్టాల్సిన ఫేజ్-××కు అదనంగా సుమారు రూ.32,000 కోట్ల నిధులు అవసరమని, వాటిని వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, గోదావరి వరద జలాలను రాయలసీమ వంటి వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో ప్రతిపాదించిన పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు గురించి వివరించారు. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చి, సాంకేతిక, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కారంపైనా సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య ఉన్న వంశధార నదీ జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు ట్రిబ్యునల్ తుది నివేదికను వెంటనే గెజిట్‌లో ప్రచురించాలని, తద్వారా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని కోరారు. అలగే ఏపీ-తెలంగాణ మధ్య గోదావరి జలాల పంపకంపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో, దీని పరిష్కారానికి తక్షణమే గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎగువ కృష్ణాపై కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు ప్రతిపాదనపై ఏపీ అభ్యంతరాలను బలంగా వినిపించారు. డ్యామ్ ఎత్తు పెంచితే దిగువన ఉన్న ఏపీకి నీటి ప్రవాహంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# కల్వకుంట్ల కవిత సమస్య వారి అంతర్గత కుటుంబ సమస్య

మొదటి పేజి తరువాయి

తానేదో బూతులు మాట్లాడుతున్నట్లు తప్పుపడుతున్న వారు.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఉద్దేశించి రండా అని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. 'మంది సంసారాలను కూలదోసేలా వార్తలు ప్రసారం చేస్తే జైలుకు వెళ్లాల్సిందే. కాళేశ్వరంపై సీబీఐ ఎందుకు దర్యాప్తు చేయడం లేదు? వారు తిరస్కరిస్తే మేము విచారణ చేయిస్తాం. ఫోన్ ట్యాపింగ్ కేసు 3 నెలలుగా పురోగతి సాధిస్తోంది. నేను ఏ ఎన్నికలను రెఫరండంగా భావించడం లేదు. స్థానిక ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు లేదు. స్థానిక నాయకులకే వదిలిపెట్టాం. ఎన్ని మునిసిపాలిటీల్లో విజయం సాధిస్తామన్నది అంచనా వేయలేదు. అజహరుద్దీన్‌ను ఎమ్మెల్సీగా నియమించేందుకు గవర్నర్‌కు ప్రతిపాదన పంపించాం..' అని సీఎం తెలిపారు.

తిరుమల లడ్డూ వ్యవహారంపై విలేకరులు ప్రశ్నించగా..అది పక్క రాష్ట్రానికి సంబంధించిన విషయమని రేవంత్ అన్నారు. తెలంగాణలోని దేవాలయాల్లో విజయా డెయిరీ నెయ్యినే వాడాలని ఆదేశించామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జైలుకెళ్లడానికి కేటీఆర్, హరీశ్ పోటీ పడుతున్నారని, అలా వెళ్తే సీఎం కావచ్చని భావిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే జైలుకెళ్లిన కవిత కూడా సీఎం అవుతానని భావిస్తోందని రేవంత్ వ్యాఖ్యానించారు

అసెంబ్లీ ఎన్నికలు 2029లోనే జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. 2028 అక్టోబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం లేదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన, కుల గణన ప్రక్రియ తర్వాత నియోజకవర్గవర్గాల పునర్విభజన జరుగుతుందని, అలాగే చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు, జమిలి ఎన్నికలు.. ఇవన్నీ అమలు చేయాలని కేంద్రం భావిస్తోందని చెప్పారు. 'పార్లమెంట్ స్థానాల డీలిమిటేషన్‌ను జనాభా లేదా ప్రోరేటా ప్రకారం చేసినా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. అందుకే ప్రస్తుతం ఉన్న మాదిరిగానే సీట్ల పెంపు ఉండాలి తప్ప మార్చకూడదు. అయితే ఏ విధానాన్ని అవలంభిస్తారన్నది కేంద్రం ఇప్పటివరకు స్పష్టం చేయలేదు. కానీ కొత్తగా కట్టిన పార్లమెంట్‌ను 840 సభ్యులు కూర్చొనే విధంగా నిర్మించారు. 50 శాతం సీట్ల పెంపు ప్రోరేటా పద్ధతిలో చేస్తే తమిళనాడులో 40 సీట్లున్న లోక్‌సభ స్థానాలు 60కి పెరుగుతాయి. ఉత్తరప్రదేశ్‌లో 80 నుంచి 120కి పెరుగుతాయి..' అని సీఎం చెప్పారు. 'రాష్ట్రంలో జిల్లాల కుదింపు లేదా పెంపు ఏదీ చేపట్టడానికి ఇప్పుడు వీలులేదు. ఎందుకంటే జనగణన పూర్తయ్యే వరకు ఎలాంటి సరిహద్దుల మార్పులు చేయొద్దని కేంద్రం అన్ని రాష్ట్రాలకు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అయినా ఎలాంటి మార్పు చేయాలన్నా అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామే తప్ప నాలుగు గోడల మధ్య కాదు. పరిగిలో జరిగిన సమావేశంలో నేను మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తా అన్నట్లు పత్రికల్లో రాయడం సమంజసం కాదు. చేవెళ్ల నియోజకవర్గంలోని మునిసిపాలిటీలకు నిధులు తీసుకురావడం, అభివృద్ధి చేసే బాధ్యతను రంజిత్‌రెడ్డికి ఇస్తానని నేను చెప్పా..' అని రేవంత్ వివరణ ఇచ్చారు.

## కేంద్ర సహకారంతో వ్యవసాయాన్ని
# మరో స్థాయికి తీసుకెళతాం

మొదటి పేజి తరువాయి

కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంగళవారం సమావేశమయ్యారు. ఈ భేటీ చాలా ఫలప్రదంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. "దేశ వ్యవసాయ జీడీపీలో ఆంధ్రప్రదేశ్ వాటా 9.9 శాతంగా ఉంది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రమంత్రి సలహాలు, సూచనలు కోరాను. మా విజ్ఞప్తి మేరకు, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఒక యాక్షన్ ప్లాన్, వాల్యూ-ఎడిషన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని శివరాజ్ సింగ్ తన శాఖ అధికారులను ఆదేశించారు" అని వెల్లడించారు. త్వరలో కేంద్ర బడ్జెట్ రానున్న నేపథ్యంలోనే అన్ని శాఖల మంత్రులతో సమావేశమవుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా దాదాపు 10 శాతం ఉందని ప్రశంసించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం హార్టికల్చర్ హబ్‌గా ఎదుగుతోందని, బడ్జెట్‌లో ప్రకటించిన పథకాలను వేగంగా అమలు చేస్తోందని కొనియాడారు. ఈ భేటీపై సీఎంవో కూడా ప్రకటన చేసింది. అందులో పేర్కొన్న మేరకు... రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో చర్చించారు. సేంద్రీయ సాగుపై ప్రత్యేక దృష్టి సారించామని, 2024-25 సంవత్సరంలో సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించామని చంద్రబాబు ఆయనకు తెలిపారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించినందున ౹ావీ-౹ా-౹ూచీూవీ ప్రోత్సాహకాలను ఇవ్వాలని కోరారు. కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ. 200 కోట్ల మేర సాయం చేయాలని, కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు ఆధునాతన పద్ధతులపై ట్రైనింగ్, నర్సరీల విస్తరణకు సహకరించాలని అన్నారు. పర్ డ్రాప్ మోర్ క్రాప్ పథకం పెండింగ్ లో ఉన్న రూ.695 కోట్లు విడుదల చేయాలని, ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ సిస్టం కింద 2025-26 సీజన్‌లో తోతాపూరి మామిడికి కేంద్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.100 కోట్ల సాయాన్ని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని, కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50 వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉన్నందున ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు.

## రూ.3.25 లక్షల కోట్ల మెగా డీల్‌కు
# కేంద్రం గ్రీన్ సిగ్నల్!

మొదటి పేజి తరువాయి

(ఎంఆర్ఎఫ్ఏ) కార్యక్రమంలో భాగంగా ఫ్రాన్స్‌కు చెందిన 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఈ వారంలోనే ఆమోదం తెలిపే అవకాశం ఉంది. సుమారు రూ.3.25 లక్షల కోట్ల విలువైన ఈ ఒప్పందం దేశ రక్షణ రంగ చరిత్రలోనే అతిపెద్దది కానుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఢిల్లీ పర్యటనకు కొద్ది రోజుల ముందే ఈ కీలక పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఒప్పందం కేవలం విమానాల కొనుగోలుకే పరిమితం కాదు. ఇందులో భాగంగా దాదాపు 100 యుద్ధ విమానాలను "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమం కింద దేశీయంగానే తయారు చేయనున్నారు. అత్యాధునిక ఫైటర్ జెట్ టెక్నాలజీ బదిలీతో పాటు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించే నిబంధనలు కూడా ఈ ఒప్పందంలో ఉన్నాయి. ఈ డీల్ ఖరారైతే ఫ్రాన్స్ తర్వాత రఫేల్ యుద్ధ విమానాలను అత్యధిక సంఖ్యలో వినియోగిస్తున్న దేశాలలో ఒకటిగా భారత్ నిలుస్తుంది. భారత్ వద్ద ఇప్పటికే 36 రఫేల్ 'జ' వేరియంట్ ఫైటర్ జెట్లు ఉన్నాయి. 2024 డిసెంబర్‌లో చివరి విమానం వాయుసేనకు అందింది. ఈ జెట్లను అంబాలాలోని 'గోల్డెన్ యారోస్' (నెం.17 స్క్వాడ్రన్), బెంగాల్‌లోని హసిమారాలో ఉన్న 'ఫాల్కన్స్' (నెం.101 స్క్వాడ్రన్)లలో మోహరించారు. వీటితో పాటు రూ.63,000 కోట్లతో 26 నేవల్ వేరియంట్ (రఫేల్-వీ) జెట్ల కొనుగోలుకు కూడా భారత్ ఆర్డర్ ఇచ్చింది. ఈ నేవల్ వేరియంట్ జెట్లను ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య విమాన వాహక నౌకలపై మోహరిస్తారు.

టాటా భాగస్వామ్యంతో దేశీయ ఉత్పత్తి

మేక్ ఇన్ ఇండియాలో భాగంగా హైదరాబాద్ కేంద్రంగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) కీలక పాత్ర పోషించనుంది. రఫేల్ జెట్‌కు సంబంధించిన ఫ్యూజ్‌లేజ్ (విమాన ప్రధాన భాగం) సెక్షన్లను ఇక్కడ తయారు చేస్తారు. 2028 నాటికి మొదటి ఫ్యూజ్‌లేజ్ సెగ్మెంట్లు తయారవుతాయని, నెలకు రెండు పూర్తి ఫ్యూజ్‌లేజ్‌లను అందించాలనే లక్ష్యంతో పనిచేయనున్నట్లు తెలుస్తోంది. అంతిమ అసెంబ్లింగ్ ఫ్రాన్స్‌లోని డస్సాల్ట్ ఏవియేషన్ ఫెసిలిటీలో జరుగుతుంది. గతేడాది మేలో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో, అలాగే లధక్‌లో కూడా రఫేల్ జెట్లు తమ సత్తా చాటాయి. 250 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల 'స్కాల్ప్' క్రూయిజ్ క్షిపణులను ఈ ఆపరేషన్‌లో రఫేల్స్ ప్రయోగించినట్లు సమాచారం. ఈ యుద్ధ విమానాలు మెటియోర్, హ్యామర్ వంటి శక్తిమంతమైన క్షిపణులను కూడా మోయగలవు. ఈ భారీ ఒప్పందంతో భారత రక్షణ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది.

## మహదేవప్పది ఆత్మహత్య కాదు...
# కాంగ్రెస్ చేసిన హత్య: బండి సంజయ్

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధాన పార్టీలన్నీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. మహదేవప్ప ఆత్మహత్యపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. మహదేవప్పది ఆత్మహత్య కాదని... కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని ఆరోపించారు. ఓటమి భయంతో కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు, అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలదని... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా భూస్థాపితం చేసే రోజులు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని రాళ్లతో కొట్టే రోజులు రాబోతున్నాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ పై యుద్ధం ప్రకటిస్తామని చెప్పారు. బీజేపీ కార్యకర్తలంతా ధైర్యంగా ఉండాలని, బీజేపీ నాయకత్వం వారికి అండగా ఉంటుందని సంజయ్ తెలిపారు. మహదేవప్ప ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పారదర్శకంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోవైపు, మహదేవప్ప ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందిస్తూ... మహదేవప్ప ఆత్మహత్య తనను కలచివేసిందని అన్నారు. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు.

# నక్సలిజంతో ఏ సమాజమూ బాగుపడలేదు

జగదల్‌పూర్ (ఛత్తీస్‌గఢ్): నక్సలిజం వల్ల ఏ సమాజం బాగుపడలేదని, అది ఉన్న చోటల్లా విధ్వంసమే జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నక్సలిజాన్ని మార్చి 31 నాటికి దేశం నుంచి పూర్తిగా తుడిచిపెట్టేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఇప్పటికీ కొందరు మావోయిస్టులు గిరిజన యువతులను తమ దళంలో కొనసాగిస్తుండడంపై అమిత్ షా ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన మావోయిస్టులందరూ లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవాలని, వారికి గౌరవప్రదమైన పునరావాసం కల్పిస్తామని సూచించారు. అలా కాదని ఇంకా ఆయుధాలతో విధ్వంసం సృష్టిస్తామంటే మాత్రం తామూ ఆయుధాలతోనే గట్టిగా బదులిస్తామని హెచ్చరించారు. 'మేం ఎవరితో పోరాడాలని అనుకోవట్లేదు. గిరిజన సోదరులు, అక్కా చెల్లెళ్లను కాపాడుకోవాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం బస్తర్ ప్రాంతం అభివృద్ధి మార్గంలో నడుస్తోంది. పాఠశాలలు తెరవడంతో పాటు రోడ్లు, మొబైల్ టవర్లు, పోస్టాఫీసులు, విద్యుత్తు సౌకర్యాలు కల్పిస్తున్నాం" అని అమిత్ షా వెల్లడించారు.

## ఏపీలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయండి

దిల్లీ: బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దిల్లీ పర్యటనలో భాగంగా అశ్వినీ వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఏపీని టచ్ చేస్తూ వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల పూర్తి, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం కోరారు. తాడిపత్రి నుంచి ముంబయి జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలన్నారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఉత్తర- దక్షిణ భారత్‌లను కలిపేలా ఇటార్సీ-విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్ పూర్- చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సహా ఆదివాసీ ప్రాంతాలను కనెక్టు చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని కోరారు. విశాఖ-విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. హైదరాబాద్- శ్రీశైలం- మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని, తిరుపతి మీదుగా విజయవాడ-బెంగుళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. వివిధ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతో పాటు రైలు బోగీ నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# వలసదారుల పడవ మునక.. 53 మంది మృతి

ఢిల్లీ: లిబియా తీరంలో మరో ఘోర ప్రమాదం జరిగింది. వలసదారులు, శరణార్థులతో వెళుతున్న ఒక రబ్బరు బోటు మధ్యధరా సముద్రంలో మునిగిపోవడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) అధికారికంగా ధృవీకరించింది. లిబియాలోని అల్-జావియా నుంచి గురువారం రాత్రి 55 మందితో ఈ బోటు బయలుదేరింది. ప్రయాణం మొదలైన ఆరు గంటల తర్వాత, జువారా తీరానికి సమీపంలో బోటులోకి నీరు చేరి మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు తన భర్తను కోల్పోగా, మరొకరు తన ఇద్దరు పిల్లలను కోల్పోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ఘటన గత గురువారం జరిగినా, ఐఓఎం సోమవారం దీన్ని వెలుగులోకి తెచ్చింది. 2026లో ఇప్పటివరకు మధ్యధరా సముద్రం దాటే ప్రయత్నంలో దాదాపు 500 మంది మరణించడం లేదా గల్లంతవడం జరిగిందని ఐఓఎం తెలిపింది. ముఖ్యంగా శీతాకాలంలో స్మగ్లర్లు నడిపే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, చాలా సంఘటనలు నమోదు కావడం లేదని పేర్కొంది. 2011లో గడాఫీ మరణం తర్వాత లిబియాలో అస్థిరత పెరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి యూరప్ కు వెళ్లే వలసదారులకు ఇది ప్రధాన మార్గంగా మారింది. హింస, దోపిడీ, బలవంతపు చాకిరీ వంటి భయానక పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకే ప్రజలు ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను అరికట్టడంతో పాటు, వలసలకు చట్టబద్ధమైన, సురక్షితమైన మార్గాలను ఏర్పాటు చేయాలని ఐఓఎం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.

# కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు పరువునష్టం దావా వేసిన అసోం సీఎం

ఢిల్లీ: అసోం అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. ఈ క్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, ఆయన కుటుంబ సభ్యులు 1,200 ఎకరాల భూములు ఆక్రమించారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీంతో, కాంగ్రెస్ నేతలు జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై హిమంత రూ. 500 కోట్లకు పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేలా మాట్లాడిన కాంగ్రెస్ నేతలు జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై పరువునష్టం దావా వేశానని హిమంత తెలిపారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి తనపై దురుద్దేశపూర్వకంగా, పరువుకు భంగం కలిగించేలా తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. వారి నుంచి రూ. 500 కోట్ల నష్ట పరిహారం కోరుతూ పరువునష్టం దావా వేశానని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.
శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలి.
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 10. (లోకల్ గైడ్).జిల్లాలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా,నిష్పక్షపతంగా , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.జిల్లా పరిధిలోని నల్లగొండ కార్పొరేషన్ తో పాటు ఆరు మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 29 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలు,మరియు ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 1097 మంది ,, 5 ప్లాటున్ల టిజిఎస్పీ పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు.ముఖ్యంగా ఈ నెల 11వ తేదీన ఒక కార్పొరేషన్ తో పాటు 06 మున్సిపాలిటీలలో 164 వార్డులో 473 పోలింగ్ స్టేషన్లలలో జరగనున్న ఎన్నికల్లో 66 సమస్యాత్మక పోలింగ్ స్టేషనులను గుర్తించి, ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలు, 07 స్ట్రైకింగ్ ఫోర్స్,14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 47 రూట్ మొబైల్ పార్టీలు, 08 ఎస్ఎస్టి టీంలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా చిన్నపాటి సమస్య తలెత్తినా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నామని అన్నారు.ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలను కట్టడి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. గత ఎన్నికల్లో గొడవలు, కేసుల్లో ఉన్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు మరియు రౌడీ షీటర్లను గుర్తించి జిల్లా వ్యాప్తంగా 333 మందిని బైండోవర్ చేయడంతో పాటు, వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా గొడవలకు గానీ, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు గానీ పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున, ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులు తీసుకురావడానికి అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 (బి.ఎన్.ఎస్.ఎస్) సెక్షన్ అమలులో ఉంటుందని, కావున నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల పరిధిలో ఎవరూ ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టే ఉద్దేశంతో నగదు, మద్యం లేదా ఇతర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చట్టబద్ధమైన చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. కావున జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకేసి ఆధ్వర్యంలో అల్పాహార వితరణ మరియు కేక్ కటింగ్



ఖమ్మం లోకల్ గైడ్ : రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అఖిల భారత సంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) ఆధ్వర్యంలో బల్లేపల్లి నందు గల మానసిక వికలాంగుల ఆశ్రమము నందు అల్పాహార వితరణ కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో కెకెసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ టెలికామ్ అడ్వైసరీ కమిటీ డైరెక్టర్స్ ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ హారిక నాయుడు, మందనపు నాగేశ్వరావు, మొగిలిచర్ల సైదులు ఆటో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గయాజ్ పాషా, నగర అధ్యక్షులు బి సతీష్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ యం నాయుడు, తాళ్లూరి రాము, ఎయిర్టెల్ నరసింహారావు, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డి మార్ట్ జానీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు తదితరులు పాల్గొన్నారు



## నల్లగొండ మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో జిల్లా అంతటా కట్టుదిట్టమైన నాకాబంది, విస్తృత తనిఖీలు.

అక్రమంగా తరలిస్తున్న 4.9 కేజీల వెండి, 24 బీర్ బాటిల్ల మద్యం, 64 చీరలు,ఇతర నిషేధిత వస్తువులను స్వాధీనం.

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 10. (లోకల్ గైడ్).నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు, ప్రత్యక్ష పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన నాకాబంది, విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్వయంగా పట్టణంలోని బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, లాడ్జీలు, హోటళ్లు, రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. చెక్‌పోస్టులు, పోలీస్ నాకాబంది, వాహన తనిఖీలు, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నాకాబంది నిర్వహిస్తూ అనుమానిత వ్యక్తులు, వాహనాలపై విస్తృత తనిఖీలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్న 4.9 కేజీల వెండి, 24 బీర్ బాటిల్ల మద్యం, 64 చీరలు,ఇతర నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకుని సంబంధిత వారిపై కేసులు నమోదు చేస్తూ కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్‌కు ముందు , పోలింగ్ పూర్తయ్యే వరకు సైలెంట్ పీరియడ్ కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కాలంలో ఎలాంటి ప్రచారం, సభలు, ర్యాలీలు, మైకుల వినియోగం, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.అక్రమ నగదు, మద్యం, ఇతర నిషేధిత వస్తువుల తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని, పట్టుబడితే ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. లాడ్జీలు, హోటళ్లలో అక్రమంగా తలదాచుకునే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.నల్లగొండ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, భద్రంగా జరిగేలా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్పష్టం చేశారు.

## బీసీవై పార్టీ తలపెట్టిన బీసీ సింహ గర్జనను విజయవంతం చేయాలి - బొడ్డు వెంకన్న యాదవ్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలుగు రాష్ట్రాల్లోని బీసీల ఐక్యత, ఆత్మగౌరవం, అధికారమే ధ్యేయంగా భారత చైతన్య యువజన పార్టీ (బీసీవైపీ) ఆధ్వర్యంలో ఈనెల 22న అమరావతిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న పూలే, అంబేద్కర్-మండల్, కర్పూరీ ప్రాంగణంలో బీసీ సింహ గర్జన నిర్వహించనున్నట్లు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు బొడ్డు వెంకన్న యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి అనంతరం మీడియాతో మాట్లాడారు. బీసీలపై దాడులు , సామాజిక బహిష్కరణ జరుగుతుందని, ఈ నేపథ్యంలో బీసీలకు రక్షణ చట్టం తేవాలని, రాజధాని ప్రాంతంలో బీసీ కులాల ఆత్మగౌరవ భవనాలకు వెయ్యి ఎకరాలు కేటాయించాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. బీసీ కులాల కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. బీసీలకు విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో చట్టసభల్లో 44శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. బీసీ సింహ గర్జనకు లక్షలాదిమంది బీసీలు తరలివచ్చి , జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు: ఎమ్మెల్యే నాయిని..

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల...జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి10(లోకల్ గైడ్ న్యూస్):భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు..మున్సిపల్ కమిషనర్‌తో కలిసి ఏర్పాట్ల క్షేత్రస్థాయి పరిశీలన రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే. .హనుమకొండ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయంలో నిర్వహించనున్న వేడుకలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 14 నుంచి 18 వరకు జరిగే ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.మంగళవారం నాడు జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆలయ పరిసరాలను సందర్శించి, భక్తులకు అందించే సౌకర్యాలు, పారిశుధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్యూ లైన్ల ఏర్పాటు, పార్కింగ్ ప్రాంతాలు, భక్తుల రాకపోకల మార్గాలు వంటి విషయాలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకుని వేదమంత్రాల సాక్షిగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు.తదనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేయి స్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి అత్యవసర సేవలను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించామని, రవాణా, పోలీస్ శాఖల సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తుల భద్రత కోసం పోలీస్ యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని పేర్కొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో భక్తులందరూ అధికారులకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, సతీష్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, ఆలయ ఈఓ అనిల్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి చివరి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా లక్ష గృహప్రవేశాల లక్ష్యంతో ముందుకెళ్తున్నాం

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సెక్రటరీ వి.పి .గౌతమ్.



నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10. (లోకల్ గైడ్).మార్చి చివరినాటికి రాష్ట్ర వ్యాప్తంగా లక్ష గృహప్రవేశాల లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సెక్రెటరీ వి.పి గౌతమ్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, పెదకాపర్తి గ్రామంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి గృహాలను పరిశీలిస్తూ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ఇప్పటివరకు బ్యాంకులో ఎంత జమ అయిందని? ఇంటి నిర్మాణ అంచనాలు? అలాగే ఇప్పటి వరకైన ఖర్చు? తదితర వివరాలను లబ్ధిదారుల నుండి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లన్నీ ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం కంటే ఎక్కువ నిధులు ఖర్చుపెట్టి నిర్మించుకుంటుండడాన్ని గుర్తించిన సెక్రటరీ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన 5 లక్షలలోపే ఇల్లు నిర్మించు కోవాలని , అప్పు చేసి ఎక్కువ మొత్తం ఖర్చు చేసి గృహాలు నిర్మించుకోవద్దని సూచించారు. ఈ విషయంపై ఇందిరమ్మ కమిటీలు గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, స్థానిక మేస్త్రీల ద్వారా సాధ్యమైనంతవరకు నిర్మాణ ఖర్చు తగ్గించి ఇల్లు నిర్మించి ఇచ్చేలా చూడాలని చెప్పారు.మరోసారి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించి లబ్ధిదారులందరికీ అవగాహన కల్పించాలని స్థానిక సర్పంచ్ వీరన్నకు సూచించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణం మొత్తం తో పాటు, ఉపాధి హామీ కింద మంజూరు చేసే బిల్లు, అలాగే మరుగుదొడ్లకు మంజూరైన ఇండ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్లాబ్, రూఫ్ స్థాయికి వచ్చిన వెంటనే వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మానికై బుక్ చేయించాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ కు సూచించారు. జిల్లాలో ఫినిషింగ్ స్టేజీలో ఎన్ని ఇండ్లు ఉన్నాయని? ప్రశ్నించగా, 6300 ఇండ్లు ఉన్నాయని గృహ నిర్మాణ పీడీ సెక్రటరీకి వివరించగా, మార్చి చివరినాటికి 6300 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో మార్చినాటికి లక్ష గృహ ప్రవేశాల లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎస్ సి కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇంకా నిర్మాణం మొదలు పెట్టని లబ్ధిదారుల తో ఆయన మాట్లాడారు ఇళ్ల నిర్మాణం ప్రారంభించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా ముందుగా లక్ష రూపాయల రుణం మంజూరు చేయించాలని, ఇంకా ఇండ్లు ప్రారంభించని లబ్ధిదారులు వెంటనే ఇండ్లు ప్రారంభించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని, ఎక్కువ కొలతలతో ఇంటి నిర్మాణం చేపట్టినట్లయితే ఖర్చు ఎక్కువ అవుతుందని, దానివల్ల ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు .ఈ విషయంపై గ్రామంలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో జయలక్ష్మి, ఏఈ ప్రీతి, సర్పంచ్ వీరన్న, తదితరులు ఉన్నారు.

## ఇష్టానుసారంగా దోమల నివారణకు రసాయనాలు పిచికారి

- ప్రభుత్వానికి బాధ్యత లేదా. ?
- ప్రజలకు ఏమన్నా అయితే బాధ్యత ఎవరిది
- బీజేపీ నేత గణేష్ ముదిరాజ్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:మియాపూర్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను మంచిగా చేసుకోవడం కోసం మేమున్నా మంటూ ముందుకు వస్తున్న కొందరు రాజకీయ నాయకులు దోమల నివారణకు రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. ఇన్నాళ్ళు ప్రజల బాగోగులు పట్టించుకొని అవకాశవాదులు ఇప్పుడు మేమేదో ఉద్ధరిస్తామనే భ్రమలో రోజుకో పార్టీ నాయకుడు వచ్చి మక్త మహబూబ్ పేట్ లో దోమల మందు పేరుతో పలు రకాల రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ప్రజల బాగోగులు చూడాల్సిన మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనీ ప్రశ్నించారు. బయటి వ్యక్తులు నకిలీ రసాయనాలు పిచికారి చేస్తుంటే నిరోధించాల్సిన అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. బయట వ్యక్తులు పిచికారి చేసే రసాయనాల వల్ల ప్రజలకు ఏవైనా రోగాలు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటే బాధ్యులు ఎవరని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రక రకాల రసాయనాలు పిచికారి చేస్తుంటే ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉందని, అధికారులు స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు చేయాల్సిన పనులు ప్రయివేట్ వ్యక్తులు చేస్తుంటే చూస్తుంటారా, అధికారులకు బాధ్యత లేదా అని, వీటిపై విచారణ జరపాలని ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

## మాజీ సర్పంచ్ అంజిరెడ్డి మనవరాలు హితిక్ష పుట్టినరోజు వేడుకలకు హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఫిబ్రవరి 10 . (లోకల్ గైడ్)నల్గొండ పట్టణంలోని వల్లపురెడ్డి కోటిరెడ్డి ఫంక్షన్ హాల్ లో అన్నపురెడ్డిగూడెం మాజీ సర్పంచ్ అంజిరెడ్డి మనవరాలు హితిక్ష పుట్టిన రోజు కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , తిప్పర్తి మాజీ జడ్పిటిసి పాశం రాం రెడ్డి లు హాజరై చిన్నారిని ఆశీర్వదించినారు.

## ఉచిత ఆరోగ్య సేవలు అందించడం హర్షణీయం



చింతకాని: లోకల్ గైడ్:ఉచిత ఆరోగ్య సేవలు అందించడం హర్షణీయమని నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో, జంగాల రాజేశ్వరరావు ఫౌండేషన్ వారి సహకారంతో నాగులవంచ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపును గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగులవంచ లో ఏర్పాటు చేసే సామాజిక సేవ కార్యక్రమాలకు తమ వంతు బాధ్యతగా తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సాయిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం వారిచే ఉచితంగా రోగులకు పరీక్షలు నిర్వహించి , మందులు అందజేశారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో డా. ప్రియాంక, సిబ్బందితో పాటు, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి గుడిమల్ల సూర్యప్రకాశరావు, సభ్యులు సాధినేని జనార్దన్ రావు, గోవర్ధన్ రావు, జల్లా వెంకటేశ్వర్లు, గజేంద్రుల నాగేశ్వరరావు, మూలగుండ్ల శ్రీహరి, ఉప్పలయ్య, సాయి , గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి కంభం సరోజినీ, విశ్రాంత ఉపాధ్యాయులు అంబటి శాంతయ్య,ఆలస్యం నారాయణ, మద్దినేని వెంకటేశ్వర్లు , కోలేటి చిన్న బ్రహ్మయ్య , కాముని కోటయ్య, సిరిసాని రమణ ప్రసాద్ (బాబు) తదితరులు పాల్గొన్నారు.



## అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ నాలుగో వర్ధంతిని జయప్రదం చేయాలి

-ఎం సిపిఐ (యు)గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ పిలుపు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ నాలుగో వర్ధంతిని విజయవంతం చేయాలని ఎం సిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం మియాపూర్ ఎం.ఏ.నగర్ పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న కామ్రేడ్ తాండ్ర కుమార్ విగ్రహం వద్ద నాలుగో వర్ధంతి కార్యక్రమా లకు సంబంధించిన కరపత్రాల ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎం సిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమరత్వం పొందిన కామ్రేడ్ తాండ్ర కుమార్ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. పేదలకు ఇండ్ల స్థలాల కోసం సాగిన పోరాటాలలో తప్పుడు కేసులు, పోలీస్ దమనఖండలు ఎదుర్కొంటూ కూడా ఎర్రజెండాను వదలకుండా పోరాటం చేశారని గుర్తు చేశారు.కామ్రేడ్ తాండ్ర కుమార్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని ప్రస్తుత రాజకీయాలు-ప్రజల కర్తవ్యం అనే అంశంతో 2026 ఫిబ్రవరి 14న రాష్ట్రవ్యాప్తంగా సభలు, సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అదే రోజు ఉదయం 10 గంటలకు మియాపూర్ క్రాస్ రోడ్‌లోని భారీ స్తూపం నుండి ఆల్విన్ కాలనీ, పోలీస్ స్టేషన్ రోడ్, కుషినగర్ మీదుగా ఎం.ఏ.నగర్ వరకు ర్యాలీ, సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, వామపక్ష శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాల ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి, మధుసూదన్, మియాపూర్ డివిజన్ నాయకులు జి.శివాని, వి. అనిత, ఎం.డి.మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో మూల్యాంకనంపై ఎఫ్.డీ.పీ

-ప్రధాన వక్తలుగా డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, డాక్టర్ శ్వేతా ముఖర్జీ




పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యలో మూల్యాంక నం'పై రెండు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్.డీ.పీ)ని ఫిబ్రవరి 13-14 తేదీలలో నిర్వహించనున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ఇంటెన్సివ్, ఆచరణాత్మక కార్యశాలలో అన్ని విభాగాలలోని అధ్యాపకులను ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా ప్రభావవంతమైన, ఫలిత-ఆధారిత అంచనా పద్ధతులను రూపొందించ డానికి, అమలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), హైబ్రిడ్ అభ్యాస వాతావరణాల సవాళ్లకు ప్రతిస్పందిస్తూ, ఈ కార్యక్రమం విమర్శనాత్మక ఆలోచన, వాస్తవికత, అర్థవంతమైన విద్యార్థుల అభ్యాసాన్ని ప్రోత్సహించే ప్రామాణికమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అంచనా వ్యూహాలపై దృష్టి సారిస్తుందన్నారు. ఎఫ్.డీ.పీ. రూబ్రిక్ అభివృద్ధి, మూల్యాంకన రూపకల్పన, డిజిటల్ సాధనాల వాడకంపై ముఖాముఖి కార్యక్రమాల మేలు కలయికగా ఇది కొనసాగుతుందని తెలిపారు. బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాయంలోని సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, బెంగళూరు ప్రాంగణంలోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్ ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ శ్వేతా ముఖర్జీ ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఈ రెండు రోజులు అధ్యాపక వికాస కార్యక్రమం ముగిసే సమయానికి, ఇందులో పాల్గొన్నవారంతా కోర్సు అభ్యాస ఫలితాలతో అనుసంధానించబడిన నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక, ప్రామాణికమైన మూల్యాంకనా లపై ఆచరణాత్మక అంతర్దృష్టు లను పొందుతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది.. బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు!

## - ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం: మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

## పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం.. 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం



ఖమ్మం:లోకల్ గైడ్:ఖమ్మం : రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం

"ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

### మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం పైగా సీట్లు కాంగ్రెస్ వే

రేపు (బుధవారం) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. "గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుంది" అని అన్నారు.

### అభివృద్ధికి పెద్ద పీట...

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 'వరి వేస్తే ఉరి' అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

## మదీనగూడ జేఎస్ఆర్ మాల్‌లో అగ్నిప్రమాదం

### -తృటిలో తప్పిన భారీ ప్రాణనష్టం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మదీనగూడ లోని జేఎస్ఆర్ మాల్‌లో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మాల్ రెండవ సెల్లార్‌లో ఉన్న క్లిన్సింక్ క్లినికల్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్యానెల్ బోర్డులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో అదే భవనంలో కొనసాగుతున్న నారాయణ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థులు భయాందోళనకు



గురయ్యారు. మంటల ధూమపానం కారణంగా ఊపిరి ఆడక పలువురు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ బయటకు పరుగులు తీశారు. విద్యార్థుల అరుపులతో పరిసర ప్రాంతం ఒక్కసారిగా భయానక వాతావరణంలోకి వెళ్లింది. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకుని తమ పిల్లల క్షేమంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సరైన ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు లేకుండానే విద్యాసంస్థను నిర్వహిస్తున్నారని నారాయణ యాజమాన్యంపై తల్లిదండ్రులు మండిపడ్డారు. ఐదు అంతస్తులలో సుమారు 2000 మంది విద్యార్థులు ఉండగా, పదవ తరగతిలోనే దాదాపు 300 మంది విద్యార్థులు అభ్యసిస్తుండడం గమనార్హం.అలాగే, క్లిన్సింక్ క్లినికల్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి కూడా సరైన అనుమతులు లేవన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే భవనంలో హోటల్, సూపర్ మార్కెట్ కొనసాగుతుండగా, అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో భారీ ఎత్తున గ్యాస్ సిలిండర్లు ఉండడంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది. సమాచారం అందగానే అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వారి సకాలంలో స్పందనతో పెద్ద ఎత్తున ప్రాణనష్టం తప్పినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను పూర్తిగా విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా విద్యార్థులకు పూర్తి భద్రత కల్పించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ జోన్‌లో నిషేధాజ్ఞలు




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్‌లో నిషేధాజ్ఞలు అమలు చేయనున్నట్లు కుత్బుల్లాపూర్ జోన్ ఇన్‌చార్జ్ డీసీపీ సాయి మనోహర్ తెలిపారు. మున్సిపల్ పోలింగ్ 2026 ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న నేపథ్యంలో, బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం ఐదుగురికి మించి గుమికూడరాదని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు మేడ్చల్, జీనోమ్ వ్యాలీ (అలియాబాద్, ఎంసీ పల్లి) పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలింగ్ కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో అమలులో ఉంటాయని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీ ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు ఈ నిషేధాజ్ఞలు అమలలో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సమయంలో పోలింగ్ కేంద్రాల సమీపంలో ప్రజా సమావేశాలు, ర్యాలీలు, గుమికూడడాలు పూర్తిగా నిషేధమని డీసీపీ తెలిపారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పీజీ హాస్టళ్లపై సైబరాబాద్ పోలీసుల నిఘా

### -నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు

### -హాస్టల్ నిర్వాహకులతో అవగాహన సదస్సు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) :మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీజీ హాస్టళ్లలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయడానికి సైబరాబాద్ పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సెక్టార్ వారీగా హాస్టళ్ల వివరాలను సేకరించామని మియాపూర్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం పీజీ హాస్టల్ యజమానులు, నిర్వాహకులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో భద్రతా చర్యలు, చట్టపరమైన నిబంధనలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి సెక్టార్‌కు ప్రత్యేక ప్రొఫార్మాను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థులు, ఉద్యోగుల పూర్తి వివరాలు, గుర్తింపు పత్రాలు, శాశ్వత చిరునామా, ఫోన్ నంబర్లను రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే హాస్టల్ ప్రవేశ–నిష్క్రమణ ద్వారాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూడాలని సూచించారు. హాస్టళ్లలో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సందర్శకుల నమోదు పుస్తకం నిర్వహణ తప్పనిసరి అని, హాస్టళ్లలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. నిబంధనల అమలులో ఎలాంటి రాజీ ఉండదని ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ హెచ్చరించారు. ప్రతి హాస్టల్ తప్పనిసరిగా సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందాలని సూచించారు. జీహెచ్ఎంసీ ట్రేడ్ లైసెన్స్, ఆహార సదుపాయాల కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ ధృవీకరణ, సిబ్బంది ఉంటే లేబర్ లైసెన్స్, అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ, భవన అనుమతులు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన హాస్టళ్లపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు.

## మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో

### -సాంస్కృతిక కార్యక్రమాలు ఘన విజయం



మహబూబ్ నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా, శ్రీ మిత్ర కళా నాట్యమండలి, మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 07నుంచి ఐదు రోజుల పాటు పద్య నాటకాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానం తీరు మైదానంలో నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా 07, 08 ఫిబ్రవరి తేదీలలో శ్రీ మిత్ర కళా నాట్యమండలి వారు ప్రదర్శించిన శ్రీకృష్ణ రాయబారం నాటకంలోని కొన్ని అంకాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన పలువురు కళాకారులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అధిక సంఖ్యలో హాజరైన ప్రేక్షకులు కళాకారుల ను ఉత్సాహపరుస్తూ ప్రదర్శనలను జయప్రదం చేశారు. రెండో రోజు (2026 ఫిబ్రవరి 09) కార్యక్రమాలలో భాగంగా, శ్రీ వీరాంజనేయ నాట్యమండలి, ఇప్పలపల్లి వారి ఆధ్వర్యంలో శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకం ప్రదర్శించగా, పొన్నకల్ కళాకారులు శ్రీకృష్ణ రాయబారం నాటకాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఈ సాంస్కృతిక వేడుకలకు చుట్టుపక్కల అనేక గ్రామాల నుంచి కళాకారులు, భక్తులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాల ను మరింత వైభవోపేతంగా నిలిపారు. ఈ కార్యక్రమంలో వి.నారాయణ చారి, వి. పాండురంగ చారి, దత్తాచారి, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలిక, క్షేమంగా తల్లి చెంతకు

### -త్వరితగతిన స్పందించిన దుండిగల్ పోలీసులు




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దుండిగల్ తప్పిపోయిన ఓ 8 సంవత్సరాల బాలికను దుండిగల్ పోలీసులు అత్యంత వేగంగా స్పందించి క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. దుండిగల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మంజు దేవి ప్రస్తుతం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిమైసమ్మ వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆమె కుమార్తె (8) ఫిబ్రవరి 09 ఉదయం 11 గంటల సమయంలో కాలనీలో ఆడుకుంటూ వెళ్లి తప్పిపోయింది. సమీప ప్రాంతాలలో కుటుంబ సభ్యులు వెతికినప్పటికీ బాలిక ఆచూకీ లభించకపోవడంతో మధ్యాహ్నం 3 గంటలకు డయల్-100 ద్వారా దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే దుండిగల్ పీఎస్ పెట్రోల్ మొబైల్-1 సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని పరిసర ప్రాంతాలలో విస్తృతంగా గాలించారు. కేవలం 45 నిమిషాల వ్యవధిలోనే బాలిక ఆచూకీని గుర్తించి సురక్షితంగా తల్లికి అప్పగించారు. తమ కుమార్తెను క్షేమంగా అప్పగించి నందుకు బాలిక తల్లి మంజు దేవి దుండిగల్ పోలీసుల తక్షణ స్పందనను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రత, ముఖ్యంగా చిన్నారుల రక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని ఈ ఘటన మరోసారి నిరూపించిందని స్థానికులు ప్రశంసించారు.

## దళిత మహిళపై జరిగిన దాడిని ఖండించండి

### కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు




మిర్యాలగూడ ఫిబ్రవరి 10 (లోపలికి గైడ్, తెలంగాణ )సమాజంలో దళితులపై రోజుకిరోజు దాడులు పెరుగుతున్నాయి సంబంధం లేని విషయం తన బాధ్యులని చేసి దాడులు చేస్తున్నారని కెవిపిఎస్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మిర్యాలగూడ లోని బాపూజీ నగర్ లోని దళిత మహిళ అయినటువంటి మొండి కత్తి జనకమ్మ పై విచక్షణ రహితంగా దాడి చేసిన కొత్త శ్రీను ఆయన భార్య స్వప్నాలు మాదిగలు మా ఇంటి ముందు నుండి వెళ్లొద్దు అని అసలు మాదిగ కులస్తులు మా ఇంటి వైపు కూడా చూడొద్దని రోడ్డుపై వెళ్తున్న జానకమ్మ పై రక్తాలు వచ్చేలా దాడి చేసి ఇష్టానుసారంగా కొట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు, జానకమ్మను పరామర్శించి అనంతమైన మాట్లాడుతూ , హైటెక్ యుగంలోని ఈ రోజుల్లో దళితులనే కారణంగా ఇంకా దాడులు జరగడం హేయమని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంతోపాటు అటం టూ మర్డర్ కేసులు పెట్టి నిందితులను కఠినంగా చట్టపరంగా శిక్షించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా వారిని పరామర్శించిన వారు ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ సభ్యులు కంభంపాటి శంకర్ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి సైదా నాయక్ దళిత మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు చిత్రం ఉమాదేవి నకిరేకంటి కృష్ణ ,అజయ్ తదితరులు పాల్గొనారు.

## పాదయాత్ర చేసుకుంటూ శ్రీశైలం చేరుకున్న శివ స్వాముల



లోకల్ గైడ్ మద్దూర్ : మద్దూర్ మండలం లోని దమగాన్ పూర్ గ్రామ శివ భక్తులు పాదయాత్ర దమగాన్ పూర్ శివాలయం నుండి బయలు దేరి మహబూబ్ నగర్ మీదుగా నల్లమల అడవులలోని అర్ధాలింగాని దర్శనం చేసుకొని శ్రీశైలం మల్లికార్జున స్వామి సన్నిధి చేరుకుంటారు ఈ ప్రయాణం 250 కిలోమీటర్ల ప్రయాణని ఐదు రోజులో పూర్తి చేసుకొని శ్రీశైలం చేరుకున స్వాములు ఓం నమః శివాయ రీపోటర్ : సురేష్ గౌడ్

## మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్య

### రాష్ట్రంలో సంచలనం రేపిన సంఘటన




నారాయణపేట జిల్లా లోకల్ గైడ్ మక్తల్ మున్సిపాలిటీ 6 వ వార్డు బి జెపి అభ్యర్థి ఎరుకల మహదే వప్ప మంగళవారం తెల్లవారు జామున ఫ్యాన్ కు ఉరి వేసు కుని మృతిచెందా డు.రేపు పోలింగ్ అనగా నిన్నటిదాకా హుషారుగా ప్రచారం చేసి గెలుపుపై ధీమాగా ఉన్న మహదేవప్ప ఆత్మహత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది.ఆత్మహత్యతో ఆయ న కుటుంబం,బిజెపి శ్రేణులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గుర య్యారు. కన్నీరు మున్నీరుగా విలపించారు.మహదేవప్ప ఆత్మహత్యకు అధికార పార్టీ వేధింపులే కారణమని బిజెపి నాయకులు ఆరోపిస్తూ ఆస్ప త్రి వద్ద ఆందోళనకు దిగా రు.పోలీసులే ఫిర్యాదు పత్రం రాసి భార్యతో బలవంతంగా సంతకం చేయించుకున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావునామాజీ ,కొండయ్య, రతంగ్ పాండురెడ్డి, పోలీసు లతో వాగ్వాదానికి దిగా రు.ఫిర్యాదులో ఏమి రాశారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ సంఘట నపై న్యాయ పోరాటం చేస్తా మని హెచ్చరించా రు.మహ దేవప్ప మృతికి ప్రగాఢ సంతా పం ప్రకటించా రు.ఆకుటుం బానికి అండగా బిజెపి నిలబ డుతుందని తెలిపారు.వార్డు ఎన్నిక వాయిదామక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు బిజెపి అభ్యర్థి మహదేవప్ప రేపు పోలింగ్ అనగా ఒకరోజు ముందు ఆత్మహత్య చేసుకోవడంతో వార్డు కౌన్సిలర్ ఎన్నిక వాయి దా పడింది.ఎన్నికల నిబంధ నల మేరకు ఎన్నికను వాయి దా వేసినట్లు తిరిగి ఎప్పుడూ నిర్వహించేది తెలుపుతామని ఎన్నికల రిటర్నింగ్ అధికాకారి తెలిపారు.

## బిజెపి అభ్యర్థి మృతి దురదృష్టకరం జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్



నారాయణపేట ఫిబ్రవరి 10లోకల్ గైడ్:మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆకాల మృతి దురదృష్టకరమని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గెలుస్తానన్న ధీమాతో ఉన్న మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.పోలింగ్ కు ఒక్క రోజు ముందు చనిపోవడం బీజేపీకి తీరనిలోటని అన్నారు.మహదేవప్ప మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.ఆయన కుటుంబానికి భగవంతుడు ఆత్మస్థైర్యం ఇవ్వాలని ఆకుటుంబానికి బిజెపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## జన్మదిన వేడుకలకు హాజరైన పాత్రికేయులు




మిడ్జిల్ ఫిబ్రవరి 10(లోకల్ గైడ్):జడ్చర్ల పట్టణంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో పోలేపల్లి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ గౌడ్ కుమారుడు దేవన్స్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మిడ్జిల్ మండలానికి చెందిన పాత్రికేయులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యంగా, విద్యలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాత్రికేయులు ఎన్ ఎమ్ మహేష్ కుమార్ బాల నారాయణ శ్రీనివాసులు ఎల్మశెట్టి శ్రీనివాసులు బరిగల శ్రీనివాసులు శ్రీను నాయక్ నిస్సార్ వేణుగోపాల్ , భీమ్ రాజ్ రమేష్ లతోపాటు పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పదంలో యూవ నేత నునవత్ కిరణ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి: లోకల్ గైడ్ ఫిబ్రవరి 10 : సింగరేణి మండలం గంగారం తండా గ్రామ పంచాయతీ యంగ్ అండ్ డైనమిక్ హీరో నునవత్ కిరణ్ కుమార్ పంచాయతీ అభివృద్ధి పనుల్లో ముందుకు అడుగువేస్తున్నాడు. ఎందరికో ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటు అభివృద్ధి పదంలో ముందుకు నాడస్తున్నాడు. తను ఎంత దూరంలో ఉన్న తన ప్రజల కొరకు ఏ ఒక్క క్షణం ఆలోచించకుండా తనకై నమ్మిన ప్రజల కొరకు ఏంత ఇంపార్టెంట్ పనిలో నిమగ్నమై ఉన్న ఏ ఒక్క క్షణం ఆలోచించకుండా గ్రామ అభివృద్ధి పదంలో ముందుకు నడవసాగుతున్నాడు. ప్రజ సమస్య లే కాకుండా గ్రామ అభివృద్ధి కై గ్రామ రహదారులు శుభ్రంగా ఉండే విధంగా, గ్రామ రహదారులకు ఇరువైపులా శు భ్రంగా ఉండే విధంగా చెత్త, చెదరాలకు కలుపు మందులను పిచ్చుకరి గవిస్తూ పల్లె రహదారులు శు భ్రంగా ఉండే విధంగా అభివృద్ధి పదంలో ముందుకు సాగుతున్నాడు.ఈ తను నమ్మిన యువత, గ్రామ పెద్దలు తనను అభివృద్ధి పదం వైపు ముందుకు నడవా సాగించినారు.

## కోక్య తండా గ్రామం లో ఉచిత పశువైద్య శిబిరం.



మిర్యాలగూడ ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్, తెలంగాణ) మిర్యాలగూడ మండలంలో పశు సంవర్ధక శాఖ, పశు గగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో మంగళవారం తుంగపాడు పశువైద్య




కేంద్రము పరిధి లోని కోక్య తండా గ్రామం లో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ మచ్చ మధుగ ప్రారంభించగా తుంగపాడు పశువైద్యాధికారి డా. చింతా జ్ఞానేశ్వర్ ప్రసాద్ రైతులకు మేలైన పశు యాజమాన్యం లో మెళకువలు తెలియజేసి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భం గా 93 పైచిలుకు పశు వులకు చూడి పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించి పలు రకాల వ్యాధులను గుర్తించి వైద్యం అందించి ఉచితం గా మందులు పంపిణీ చేయడం జరిగింది. 65 దూడ లకు నట్టల నివారణ మందులను త్రాగించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ రాయపాటి రాంబాబు, వార్డ్ మెంబర్ మాలోతు జ్యోతిచిరంజీవి, మాజీ ఎంపీటీసీ మాలోతు రమేష్ నాయక్ తుంగపాడు పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ నాగేందర్, శ్రీకాంత్, సహాయకులు నరసయ్య, సూపర్వైజర్ శివారెడ్డి గోపాల మిత్రులు ప్రభాకర్, సందీప్ అధిక సంఖ్య లో గ్రామ రైతులు పాల్గొన్నారు

## పోలింగ్ కు సర్వం సిద్ధం పంపిణీ కేంద్రాన్ని సంద ర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్



నారాయణపేట ఫిబ్రవరి 10:లోకల్ గైడ్:మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను మంగళ వారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూ షన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వ హణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకో వాలని కలెక్టర్ సూచించారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయం లో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబ స్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తి నా వెంటనే ఆర్వో, స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తేవాలని సూచించారు.స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్ళను సైతం పరిశీలించిన కలెక్టర్, సీ.సీ టీవీలు ఏర్పాటు చేయాలని, ఒక్క సెకను కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాం గులకు ర్యాంపులు, వీల్ చైర్లు అందుబాటులో ఉండాలన్నా రు. సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా అన్ని వస తులు అందుబాటులో ఉండా లని, ప్రశాంత వాతావరణం లో సజావుగా ఎన్నికలు జరి గేలా కృషి చేయాలని అన్నా రు. అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదు ర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎంతో అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీ సర్ రామచందర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ గోల్కొం డ నర్సయ్య, మాస్టర్ ట్రైనర్, ఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర కాశినాథ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

### మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట షాద్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ కింగ్ మేకర్ శ్రీ తాండ్ర కాశీనాథ్ రెడ్డి కి జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి మర్యాదపూర్వకంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు.

## మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి : లోకల్ గైడ్ తెలంగాణ ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 10: జిల్లాలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలకు బుధవారం నిర్వహించనున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా కరీంనగర్



జిల్లాలో పోలింగ్ జరగనున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా చొప్పదండి మున్సిపాలిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు. చొప్పదండిలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న.

### బీసీ కౌన్సిలర్ అభ్యర్థులను ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్న.

### వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్ తెలంగాణ) డిపోతామనే భయంతో జనరల్ సీట్లలో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి అగ్రకులాలకు చెందిన వారిపై చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.బీసీలలో వచ్చిన చైతన్యం చూసి తట్టుకోలేక ఇలా బెదిరింపులకు,దౌర్జన్యాలకు దిగడం ప్రజాస్వామ్యంలో సరికాదని అన్నారు.

## మహదేవప్ప ది ఆత్మహత్య కాదు... కాంగ్రెస్ ప్రభుత్వం హత్య

### సీఎం జిల్లాలో పెరిగిన అరాచకాలు

### ప్రజలే బుద్ధి చెబుతారు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



నారాయణపేట ఫిబ్రవరి 10:లోకల్ గైడ్:నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ 6 వ వార్డు బి జెపి అభ్యర్థి ఎరుకల మహదే వప్ప మంగళవారం తెల్లవారు జామున ఫ్యాన్ కు ఉరి వేసు కుని మృతి చెందడం దురదృష్ట కారణమని ఆయనది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ ప్రభుత్వం చెందిన హత్య అని బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం మక్తల్ కు చేరుకున్నారు.ఎంపీ డి కే.అరుణ,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి తో కలిసి ఆస్పత్రి వద్ద మహదేవప్ప మృతదేహంపై పూలు వేసి సంతాపం ప్రకటించారు .అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సీఎం.రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు,దౌర్జన్యాలు శృతిమించిపోయాయని అన్నారు.ఓటమి భయంతో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను బెదిరించడం,కిడ్నాప్ చేయడం సర్వ సాధారణం అయిందన్నారు.అందులో భాగంగానే రేపు పోలింగ్ అనగా నిన్నటిదాకా హుషారుగా ప్రచారం చేసి గెలుపుపై ధీమాగా ఉన్న మహదేవప్ప ఆత్మహత్యకు అధికార పార్టీ వేధింపులే కారణమని అన్నారు.ఆయనది ఆత్మహత్య కాదని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని మండిపడ్డారు.దీనికి సి.ఏం.రేవంత్ రెడ్డి,మంత్రి వాకిటి శ్రీహరి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.పోలీసుల తీరు ఏమి బాగాలేదని అధికార పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని విమర్శించారు.మహదేవప్ప మృతిపై సమగ్ర న్యాయ విచారణ జరపాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహ దేవప్ప మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించా రు.ఆకుటుంబానికి అండగా బిజెపి నిలబడుతుందని తెలిపారు.

## పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి.



గద్వాల, లోకల్ గైడ్ :మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అధికారులు, ఇతర సిబ్బంది పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. గోనుపాడు గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గద్వాల మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల్లోనీ 77 వార్డుల్లో 189 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ అధికారులకు సహక రించేందుకు రిటర్నింగ్, జోనల్ అధికారులు, మున్సిపల్, పోలీస్ యంత్రాంగం ఇతర సిబ్బంది కలిపి సుమారు 2000 మంది విధులు నిర్వర్తిస్తున్నారన్నారన్నారు.అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలోనే ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమును ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అలాగే కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాటుచేసిన నాలుగు హాల్స్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పి మొగిలయ్య, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, తహసిల్దార్ మల్లికార్జున్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొదటగా పోచారం సతీమణి శ్రీమతి పుష్ప పోచారం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి తన 77 వ పుట్టిన రోజు సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని నివాసంలో కుటుంబ సభ్యులు మరియు బాన్సువాడ పట్టణ నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి మొదటగా పోచారం గారి సతీమణి శ్రీమతి పుష్ప పోచారం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారుఅనంతరం పోచారం గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన సోదరుడు పోచారం శంభు రెడ్డి గారు,రాష్ట్ర అగ్రోస్ శ్రీ కాసుల బాలరాజు గారు, కుమారులు మాజీ డిసిసిబి చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారు, పోచారం సురేందర్ రెడ్డి గారు, బాన్సువాడ పట్టణ నాయకులు, అభిమానులు.

## తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు ఎస్ ఎస్ కె కేంద్రం ,ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో క్యాంప్




లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి : రామారెడ్డి మండలంలోని రెడ్డి పేట గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నాగులపల్లి రాజేందర్ గారు హాజరై గ్రామస్తులు అందర్నీ కూడా వైద్య సేవల గురించి వివరించి జరిగింది . డాక్టర్ స్నేహ మేడం అందరికీ హెచ్ఐవి,హెచ్ బి ఎస్,హెచ్ సి వి, ఆర్ బి ఎస్,ఎం పి, డెంగ్యూ, చాతి పరీక్షలు,వివిధ రకాలైన సేవల గురించి వివరించి అవసరమైన వారికి పరీక్షలు చేయడం జరిగింది. దీనిలో భాగంగా సుమారుగా గ్రామంలో ఎక్సేలు లు 70 మందికి రక్త పరీక్షలు 164 మందికి నిర్వహించి వారికి రిపోర్టులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రెడ్డి పేట, రామారెడ్డి మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ సురేష్, ఏ ఆర్ టి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది వీరందరూ గ్రామంలోని ప్రజలకు వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని పైన తెలిపిన టెస్టులని వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి తరఫున డిపిఎం సురేందర్ రెడ్డి,సిఎస్ఓ నవీన్ కుమార్,ఎన్ఏసిపి కౌన్సిలర్ నాగరాజు,శేఖర్,మెహరాజ్, వై ఆర్ జి ఓ ఆర్ డబ్ల్యు లు కృష్ణమూర్తి,శ్వేత,ఎంపీహెచ్ఏ లు భువనేశ్వరి,రాణి,ల్యాబ్ టెక్నీషియన్ సురేష్,టెక్నీషియన్లు దత్తాద్రి, సరోజ, శ్యాం కుమార్ వి డి సి అధ్యక్షులు లక్కాకుల నరసింహులు,వార్డు సభ్యులు అశ్వక్,ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ధన్యవాదాలు సార్ భవదీయ ఏ. శ్రీనివాస్ గౌడ్

## ఘనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సదాలక్ష్మి జన్మదిన వేడుకలు.




రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 10, (లోకల్ గైడ్ ): గ్రేస్ స్వచ్ఛంథ సంస్థ వ్యవస్థపక అధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దేశి సదాలక్ష్మి పుట్టినరోజు వేడుకలు మంగళవారం శివరాం పల్లి లోని నైట్ షెల్టర్ లో ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె అనాధలకు అన్నదానం చేశారు. గ్రేస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రవళిక, వినోద్, వెంకటేష్, మణెమ్మ గ్రేస్ బాలకార్మిక పునర్వస విద్యార్థులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, బాల్ రాజ్, నవీన్, శ్రీశైలం యాదవ్ కుటుంబ సభ్యులు, హెల్త్ డిపార్ట్ మెంట్ సిబ్బంది, కాలనీ వాసులు, అభిమానులు పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి అనాధలకు పంచిపెట్టారు.

## కారేపల్లి లో తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



కారేపల్లి...ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 10 : తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబురీ దయాకర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కారేపల్లి మండల కేంద్రంలోని సినిమహల్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతి రావు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న కు కుడి బుజం వలె ఉంటూ, ఉమ్మడి జిల్లాల ప్రజల కష్ట సుఖాలు పాలు పంచుకుంటు అందులో భాగంగా కారేపల్లి ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించే మంచి మనసున్న నాయకుడు దయాకరన్న అని ఇమ్మడి అన్నారు. ఆయన పుట్టిన రోజు జరుపుకోవడం చాలా ఆనందాయకమణి పలికినాడు .కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి కాంగ్రెస్ నాయకులు సురేందర్ మానియార్ . తోగర శ్రీను,వార్డ్ మెంబెర్స్ అదెర్ల అంజయ్య, మేకల కుమార్, ఇమ్మడి సీతారాములు, శ్రీను రెడ్డి, తురక రాంబాబు, సోమందుల వెంకన్న, కంపాటి రవి, చెవుల లక్ష్మీ నారాయణ, పూనం వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, మద్దెబోయిన మల్లేష్, ఆవుల క్రిష్ణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న ఎన్నికల సామగ్రిని దగ్గరుండి పరిశీలించిన జిల్లా కలెక్టర్

### పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### పోలింగ్ శాతం నివేదికలను సమయానుసారంగా అందించాలి

### రేపటి పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### వంద శాతం పోలింగ్ జరగాలి

### పోలింగ్ ఉదయం 7 00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు




లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి :2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో జిల్లాలో రేపు బుధవారం (11వ తేదీ) న జరగనున్న పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రం లోని ఎూా కార్యాలయం లోని ాావీజ గోడౌన్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు.పోలింగ్ ప్రక్రియ నిరంతరాయంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు ఎన్నికల సామగ్రిని సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు.ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన మౌలిక వసతులు అన్ని పోలింగ్ కేంద్రాల్లో కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పోలింగ్‌కు సంబంధించి సిబ్బందితో పాటు ఎన్నికల సామగ్రిని బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ సామగ్రిని చెక్‌లిస్ట్ ఆధారంగా పరిశీలించుకోవాలని, పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అనంతరం అవసరమైన అన్ని వస్తువులు తమ వద్ద ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని ఆదేశించారు. రిజర్వ్ కౌంటర్, స్పెషల్ కౌంటర్లలో పోలింగ్‌కు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు, ఫారాలు, కవర్లు తదితర సామగ్రిని సరిచూసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ అనంతరం జోనల్ అధికారులు రూట్ వారీగా పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపించడంలో సహకరిస్తారని తెలిపారు.పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, పోలింగ్ ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుందని, పోలింగ్‌కు ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు.పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమ కేంద్రాలకు తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ పూర్తి చేసి రిసెప్షన్ కేంద్రానికి చేరుకునే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.పోలింగ్ సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన వసతులు, బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కామారెడ్డి లో 49 వార్డులు 152 పోలింగ్ కేంద్రాలుపురుషులు 48389స్రీలు.50907. 17మొత్తం. 99313 ఎల్లారెడ్డి లో 12 వార్డులు,పోలింగ్ కేంద్రాలు 24, పురుషులు. 6321స్రీలు 6943



1మొత్తం. 13265 బాన్సువాడ లో 19 వార్డులు, 39 పోలింగ్ కేంద్రాలుపురుషులు. 11578స్రీలు. 12599 11మొత్తం. 24188 బిచ్కుంద 12 వార్డులు, పోలింగ్ కేంద్రాలు 24పురుషులు. 6201 స్త్రీలు. 6556 2మొత్తం. 12759 గ్రాండ్ 92 వార్డులు 239 పోలింగ్ కేంద్రాలు పురుషులు. 72489స్త్రీలు. 77005ఇతరులు 31మొత్తం. 149525 ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఆధిక్య ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కేంద్రం తీసుకున్న చర్యలేంటి



(ఖమ్మం లోకల్ గైడ్) వెనుకబడిన జిల్లాల గుర్తింపు వివరాలను పార్లమెంట్‌లో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రిన్యూఢిల్లీ: దేశంలో విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల గుర్తింపు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఆధిక్య ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో ఈ అంశాలను ప్రస్తావిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. బాలికల కోసం ఈబీబీ ద్వారా అభివృద్ధి చర్యలు..జిల్లాల స్థాయిలో కాకుండా మహిళల గ్రామీణ అక్షరాస్యత జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎడ్యుకేషన్ బ్యాక్వర్డ్ బ్లాక్స్ (ఈబీబీ)లుగా గుర్తించి అక్కడ విద్యా అభివృద్ధి చర్యలు అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.బాలికల విద్యకు ప్రాధాన్యం ఇస్తూ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా( కేజీబీవీ )లుఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5,269 కేజీబీవీలు పనిచేస్తుండగా, వాటిలో 7.58 లక్షల మంది బాలికలు చదువుకుంటున్నారని తెలిపారు. ఇందులో గణనీయ సంఖ్యలో ఎస్సీ, ఎస్టి బాలికలు ఉన్నట్లు వెల్లడించారు.ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా ఇలా..అలాగే ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం, బ్లాక్ ల ద్వారా వెనుకబడిన ప్రాంతాల్లో విద్యతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి వివరించారు.

## పుర ఎన్నికల్లో సిపిఐఎం అభ్యర్థులను గెలిపించండి.

సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 10.(లోకల్ గైడ్)నల్లగొండ జిల్లాలో. 6 మున్సిపాలిటీలతో పాటు నల్లగొండ కార్పొరేషన్ కు జరుగుతున్న పురపాలక ఎన్నికల్లో సిపిఐఎం అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. మంగళవారం సిపిఐఎం జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రజా పోరాటా లు నిర్వహిస్తూ ప్రజల అండదండలతో బరిలో నిలిచిన సిపిఐఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ప్రస్తుత ఎన్నికల్లో డబ్బు ,మద్యం ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉందని తెలుస్తోందని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి బుధవారం తెల్లవారుజామున ప్రలోభాల కు గురి చేయడానికి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు .ప్రజాస్వామ్యంలో ప్రజా హక్కులను కాపాడుకోవడానికి ప్రశ్నించే తత్వాన్ని నిలబెట్టేందుకు ఓటు హక్కును నికార్సుగా వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య రక్షణకై ప్రజల హక్కులకై పోరాటం చేస్తున్న సిపిఐఎం అభ్యర్థులను గెలిపించాలని ,లౌకిక ప్రజాస్వామ్మిక శక్తులను గెలిపించాలని ఆయన కోరారు.పురపాలక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించాలని అన్నారు. కులం, మతం పేరుతో అనేక కు యు క్తు లు పన్ను తూ మత ఘర్షలను రెచ్చగొడుతూ. అవకాశవాదాన్ని ముందుకు తీసుకొచ్చి లబ్ధి పొందుతుందన్నారు. యువత ,మహిళలు, ప్రజలు వారిపట్ల అప్రమత్తంగా ఉంటూ సిపిఐఎం బలపరుస్తున్న అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలన్నారు. 10 రోజులపాటు జరిగిన ప్రచార కార్యక్రమాల్లో సభలు సమావేశాల్లో ప్రజలు పాల్గొన్నారు ఆదరించారు అయినప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రలోభాలు పెట్టి ఓట్ల కొనుగోలుదారులు వస్తున్నారు వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజాస్వామ్యాన్ని పరీక్షించుకొని నికార్సైన కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది..
## బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు



( ఖమ్మం లోకల్ గైడ్)ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలుపుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం.. 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు."ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.రేపు (బుధవారం) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. "గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుంది" అని అన్నారు. గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 'వరి వేస్తే ఉరి' అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

## ఎంజి యూనివర్సిటీలో సేఫర్ ఇంటర్నెట్ డే.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 10. (లోకల్ గైడ్)కేంద్ర ఎలక్ట్రానిక్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ , జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అనుమతితో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఆధ్వర్యంలో భారతదేశవ్యాప్తంగా మంగళవారం నిర్వహించే సేఫర్ ఇంటర్నెట్ డే ని మన నల్లగొండ జిల్లాలోని మహాత్మ గాంధి యూనివర్సిటీ లో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ వసుంధర , జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి వంశీధర్ రెడ్డి, ఐ రాడ్ మేనేజర్ గోపినాధ్, నిక్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, ప్రొఫెసర్స్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిక్ డి ఐ ఓ వంశి ఇంటర్నెట్ , ఏ × ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి , దానిని సరిగా వాడకపోతే ఎటువంటి దుష్పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుంది దానిలో తీసుకునే జాగ్రత్తలను తెలిపినారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయి దాని నుండి మనల్ని ఎలా కాపాడుకోవాలి అనే విషయాలను వివరించారు. మనం చేసే చిన్న చిన్న తప్పుల వల్లనే మనం సైబర్ నేరాలలో బాధితులం అవుతున్నామని చిన్నచిన్న జాగ్రత్తలు పాటించడం వల్ల మనల్ని మనం కాపాడుకోవచ్చని తెలిపినారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన వల్లూరు పల్లి అజయ్ కుమార్



(ఖమ్మం లోకల్ గైడ్ )ఖమ్మం మంగళవారం నాడు స్థానిక ఎస్సార్ కాన్వెంట్స్ ఆల్ నందు తెలంగాణ రెవెన్యూ శాఖ మరియు గృహ శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి కాంగ్రెస్ 50 డివిజన్ నాయకులు వల్లూరు పల్లి అజయ్ కుమార్ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎలక్షన్లలో తెలంగాణలో అన్ని మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని ఈ సందర్భంగా వారికి తెలియజేసినారు.

# మునిసిపల్ పోలింగ్ కు పటిష్ట ఏర్పాట్లు..
# జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ల

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, : ఖమ్మం లోకల్ గైడ్:జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్ల లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఫిబ్రవరి 11 బుధవారం న నిర్వహించే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీకి జ్యోతి నిలయం నందు, కల్లూరు మున్సిపాలిటీకి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలతో పాటు రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్,



స్ట్రాంగ్ రూం కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేసిన స్ఫూర్తితో జిల్లాలో పురపాలక ఎన్నికలను పకడ్బందీ చర్యలతో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఫిబ్రవరి 11 బుధవారం జిల్లా పరిధిలో ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ లలో వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లోకేషన్స్ గుర్తించి ఆయా కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. ఓటు హక్కు అందరి భాధ్యత అని, ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 117 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికల సజావు నిర్వహణకు పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసి, మైక్రో అబ్జర్వార్లను నియమించినట్లు వివరించారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు సరిపడా బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహసీల్దారు లక్ష్మి, ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్లు నరసింహ, రామదుర్గారెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా రంగా పరిరక్షణ కార్మిక హక్కులకై జరిగే
# జాతీయ సమ్మె జయప్రదం చేయండి..

ఆటో అడ్డాలకు స్థలాలు కేటాయించి ప్రమాద బీమా రూ 10 లక్షలు ఇవ్వాలి..

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 రవాణా చట్టం రద్దు చేయాలి..

మద్దాల ప్రభాకరరావు సీఐటీయూ జిల్లా నాయకులు..



ఖమ్మం జిల్లా, మధిర (లోకల్ గైడ్ )రవాణా రంగ పరిరక్షణ కార్మిక హక్కుల సాధనకై ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు ఇతర కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా రవాణా రంగంలో ఆటో,ట్రాలీ,క్యాబ్, డీసీఎం లారీ,స్కూల్ బస్సు,అంబులెన్స్,ట్రాక్టర్స్, మెకానిక్స్,ఆపరేటర్స్ తదితరులు ఈనెల 12న జరుగుతున్నా జాతీయ సమ్మెలో జయప్రదం చేయాలని ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామం ఆటో యూనియన్ కు సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్.పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకరరావు. మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆటో, రవాణా కార్మికుల ఇచ్చిన హామీని అమాలు చేయాలనీ రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని ఇదే ఆటో,రవాణా కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటు కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ కట్టలేక ఆటోలను అమ్ముకొని రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు..ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రతి ఆటో,రవాణా కార్మికునికి సంవత్సరానికి 12,000 జీవన భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒక పక్క డీజిల్ పెట్రోల్ నిత్యవసర వస్తువులు బీమా ప్రీమియం మొదలైన ఖర్చులు బాగా పెరిగి కిరాయిలు లేక ఇబ్బంది పడుతుంటే సర్వీస్,ట్రాన్స్పోర్ట్ ఆటో,రిక్షాలకు సరిపడా పార్కింగ్ స్థలాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది కానీ అలా చేయడంలో ఘోరంగా విఫలమయ్యి ప్రభుత్వా తప్పిదానికి డ్రైవర్లు అనాధికారిక స్థలాలలో వాహనాలు ఆపారనే సాకుతో ఇది పెద్ద నేరంగా పరిగణిస్తూ బారి జరిమానాలతో,అక్రమా చలాన్లు విధిస్తూ ప్రభుత్వ అధికారులు కార్మికుల సొమ్మును కొల్లగొడుతున్నారు.పోలీసులు,ఆర్ టి ఎ వేదింపులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయిన ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల వారి జీవన భృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన లేక ఆటో,రవాణా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం ప్రశ్నార్థకంగా మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని బి ఎన్ ఎస్ సెక్షన్ 106(2)&(3) ను ఉపసంహరించుకోవాలని రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలనీ ఈఎస్ఐ,పిఎఫ్ చట్టాలను సవరించి రోడ్డు రవాణా కార్మికులందరికీ వర్తించేలా చేయాలనీ ప్రభాకర్ ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా, పండ్, నాగేశ్వరావు,తదితరులు,పాల్గొన్నారు..

# ఖమ్మం జిల్లాను క్రీడా ప్రతిభకు కేంద్రంగా ర్చిదిద్దాలి...




ఖమ్మం :లోకల్ గైడ్:సీఎం కప్ 2025-26 రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లాకు ప్రస్తుత సంవత్సరం కనీసం75 మెడల్స్ వచ్చేలా క్రీడాకారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్, స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2025-26 జిల్లా స్థాయి క్రీడా పోటీలను మంగళవారం క్రీడా జ్యోతి వెలిగించి, ప్రారంభ సూచకంగా బెలూన్లను గాలిలో ఎగురవేసి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలను గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. పోటీలలో గెలుపొంది, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. 44 రకాల క్రీడలలో జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని, ఇక నుంచి పోటీ మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు. క్రీడాకారులు ప్రతి ఒక్కరు బలంగా విజయం సాధిస్తామని విశ్వాసంతో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, మన వంతు వంద శాతం ప్రయత్నం చేయడం మన బాధ్యతని అన్నారు. క్రీడలలో గెలిచినప్పుడు పొంగి పోవడం, ఓడిపోయినప్పుడు కృంగి పోవడం చేయవద్దని హితవు చేశారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా క్రీడా స్ఫూర్తి కల్గి ఉండాలని, ఈ స్ఫూర్తి మనకు జీవితకాలంలో చాలా అంశాలలో ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాకు రాష్ట్రస్థాయి పోటీలలో 47 మెడల్స్ సాధించారని, ప్రస్తుత సంవత్సరం 75 మెడల్స్ సాధన లక్ష్యంగా క్రీడాకారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025-26 క్రీడా పోటీలకు ఖమ్మం జిల్లా నుంచి అత్యుత్తమ బృందాలను పంపే విధంగా క్రీడా కోచ్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్రీడా జెండాను ఎగురవేశారు. ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారిణి చైతన్య జైని, అధికారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు

**ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 144 సెక్షన్ అమలు) జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

నారాయణపేట ఫిబ్రవరి 10:(లోకల్ గైడ్ )మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కునెల, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 5,50 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ఎన్ని కల బందోబస్తు వచ్చిన పోలీసులకు మంగళవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో, మద్దూర్, కోస్గి బందోబస్తు పోలీసులకు కోస్గి లోని పంచాక్షరి ఫంక్షన్ హాల్ లో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు , సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు.ప్రశాంత వాతావర ణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు నాలుగు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 28 రూట్లుగా డివైడ్ చేసి, రూట్ మొబైల్స్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో రిసర్వ్ టీమ్స్ , స్ట్రయికింగ్ ఫోర్స్ స్పెషల్, స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని, 100 మీటర్ల వరకు ముగ్గుతో మార్కింగ్ వేయించి ఎవరిని లోపలికి రానివ్వరాదు అని, వాహనాల పార్కింగ్ 200 మీటర్ల దూరంలోనే వాహనాల పార్కింగ్ చేయాలని, ప్రజలు ఎవరు గుంపులు గుంపుగా ఉండకుండా చూడాలని తెలిపారు. రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద, రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, సిఐలు శివ శంకర్, రవి బాబు, సైదులు, భగవత్ రెడ్డి, ఎస్ఐ లు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్ వద్ద లక్షా17వేల నగదు పట్టివేత

సీఐ శివ శంకర్



నారాయణపేట ఫిబ్రవరి 10:(లోకల్ గైడ్ )మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా మంగళవారం నారాయణపేట పట్టణంలోని ఎర్ర గుట్ట చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టినట్లు సిఐ శివ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు లు తెలిపారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్‌కు చెందిన మహమ్మద్ షఫీ అనే వ్యక్తి యాదగిరి నుండి మహబూబ్‌నగర్‌కు లక్షా17 వేల నగదును తీసు కెళ్తుండగా ఎర్ర గుట్ట చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ నిర్వహించి ఆ నగదుకు సంబంధించి ఎటువంటి సరైన బిల్లులు లేదా ఆధారాలు చూపించ లేకపోయాడని తెలిపారు.దీంతో ఎన్నికల నిబంధనల మేరకు ఆ నగదును స్వాధీ నం చేసుకొని, తదుపరి చర్యల నిమిత్తం గ్రీవియన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా అనుమానాస్పద నగదు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎన్నికల నిబంధన లను పాటించాలని ఆయన సూచించారు.



# మహిళ సంఘాలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం: బీరెల్లిగూడెం సర్పంచ్ దాసరి గోవర్ధన్ యాదవ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్).మహిళ సంఘాలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని బీరెల్లిగూడెం సర్పంచ్ దాసరి గోవర్ధన్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని బీరెల్లిగూడెం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరైన మహిళా సమైక్య సంఘ బంధం భవనానికి పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంఘం బంధం భవనంలో మహిళలు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ దోటి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ శాఖ దాసరి సత్యనారాయణ, మహిళా సంఘం అధ్యక్షురాలు దాసరి ఊర్మిళ, విఓఏ వసంత, పాలకవర్గ సభ్యులు దాసరి మహారాజ్, వెంపాల మల్లేష్, దాసరి రమ్య రాంబాబు, గ్రామ పెద్దలు బూడిద లింగస్వామి, వెంపాల లింగస్వామి, దాసరి వెంకన్న, బొల్లం అశోక్, బెల్లం నరసింహ మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ...



( ఖమ్మం లోకల్ గైడ్ )జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలిఎన్నికల నియమావళి ఉల్లంఘున జరగకుండా పకడ్బంది ప్రణాళికతో పోలీసు విధులుమున్సిపల్ ఎన్నికలకు 11 వందల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తఎన్నికల విధులు, విధివిధానాలపై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్‌జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది యొక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఎదులాపురం మున్సిపాలిటీ సంబందించి ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని,ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు.అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించాలన్నారు.శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని,అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లవద్దని సూచించారు.ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని గ్రహించాలన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీమ్స్, చెక్ పోస్టులు, రూట్ మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా పోలింగ్ అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొవాలని సూచించారు. ఐదు మున్సిపాలిటీలలో 11 వందల మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారని అన్నారు. ఎక్కడ కూడ ఘర్షణ వాతావరణం లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. అడిషనల్ డీసీపీలు -04ఏసీపీలు -08సిఐలు - 25ఎస్సైలు - 80పోలీస్ సిబ్బంది -975కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏసీపీ తిరుపతి రెడ్డి, నర్సయ్య, రూరల్ డివిజన్, సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# రవాణా రంగా పరిరక్షణ కార్మిక హక్కులకై జరిగే జాతీయ సమ్మె జయప్రదం చేయండి..

ఆటో అడ్డాలకు స్థలాలు కేటాయించి ప్రమాద బీమా

రూ 10 లక్షలు ఇవ్వాలి..

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 రవాణా చట్టం రద్దు చేయాలి..

మద్దాల ప్రభాకరరావు సీఐటీయూ జిల్లా నాయకులు..



ఖమ్మం జిల్లా, మధిర (లోకల్ గైడ్ )రవాణా రంగ పరిరక్షణ కార్మిక హక్కుల సాధనకై ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు ఇతర కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా రవాణా రంగంలో ఆటో,ట్రాలీ,క్యాబ్, డీసీఎం లారీ,స్కూల్ బస్సు,అంబులెన్స్,ట్రాక్టర్స్, మెకానిక్స్,ఆపరేటర్స్ తదితరులు ఈనెల 12న జరుగుతున్నా జాతీయ సమ్మెలో జయప్రదం చేయాలని ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామం ఆటో యూనియన్ కు సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్.పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మద్దాల ప్రభాకరరావు. మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆటో, రవాణా కార్మికుల ఇచ్చిన హామీని అమాలు చేయాలనీ రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని ఇదే ఆటో,రవాణా కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటు కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ కట్టలేక ఆటోలను అమ్ముకొని రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు..ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రతి ఆటో,రవాణా కార్మికునికి సంవత్సరానికి 12,000 జీవన భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒక పక్క డీజిల్ పెట్రోల్ నిత్యవసర వస్తువులు బీమా ప్రీమియం మొదలైన ఖర్చులు బాగా పెరిగి కిరాయిలు లేక ఇబ్బంది పడుతుంటే సర్వీస్,ట్రాన్స్పోర్ట్ ఆటో,రిక్షాలకు సరిపడా పార్కింగ్ స్థలాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది కానీ అలా చేయడంలో ఘోరంగా విఫలమయ్యి ప్రభుత్వా తప్పిదానికి డ్రైవర్లు అనాధికారిక స్థలాలలో వాహనాలు ఆపారనే సాకుతో ఇది పెద్ద నేరంగా పరిగణిస్తూ బారి జరిమానాలతో,అక్రమా చలాన్లు విధిస్తూ ప్రభుత్వ అధికారులు కార్మికుల సొమ్మును కొల్లగొడుతున్నారు.పోలీసులు,ఆర్ టి ఎ వేదింపులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయిన ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల వారి జీవన భృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన లేక ఆటో,రవాణా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం ప్రశ్నార్థకంగా మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని బి ఎన్ ఎస్ సెక్షన్ 106)(2)&(3) ను ఉపసంహరించుకోవాలని రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలనీ ఈఎస్ఐ,పిఎఫ్ చట్టాలను సవరించి రోడ్డు రవాణా కార్మికులందరికీ వర్తించేలా చేయాలనీ ప్రభాకర్ ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమలో షేక్ నాగుల్ మీరా, పండ్, నాగేశ్వరావు,తదితరులు,పాల్గొన్నారు..

# పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన సిపి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10(లోకల్ గైడ్ న్యూస్):నేడు జరిగే మున్సిపల్ నేపథ్యంలో పరకాల మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పరకాల మండల కేంద్రంలోని ప్రవైయిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగుతున్న తీరుపై పోలీస్ సంబంధిత అధికారులను వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ఇదే కళాశాలలో ఏర్పాటు ఎన్నిక లెక్కింపు కేంద్రాలతో పాటు, బ్యాలేట్ బాక్స్‌లను భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను పోలీస్ కమిషనర్ అడిషినల్ కలెక్టర్ రవితో కలసి పరిశీలించారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లపై పోలీస్ సంబంధిత రెవేన్యూ అధికారులకు పలు సూచనలడ

# నేటి మున్సిపల్ పోలింగ్ కు సర్వం సిద్ధం

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్ న్యూస్): పరకాలలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్,హనుమకొండ: పురపాలక ఎన్నికలకు సర్వం సిద్ధమైంది అన్నారు. జిల్లాలోని పరకాల పురపాలక సంఘంలోని 22 వార్డులకు బుధవారం పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు.మంగళవారం పరకాల లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పోలింగ్ మెటీరియల్ తీసుకొని సరి చూసుకుంటున్న ఎన్నికల



సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఎంతమంది పిఓలు, ఏపీవోలు ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు హాజరు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ సంబంధించిన ఏర్పాట్లను గురించి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రొజెక్టర్ స్క్రీన్ పెట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డు స్థానాలకు 44 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పోలింగ్ సామగ్రితో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బస్సులలో బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, టిపిఓ సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి




జడ్చర్ల/మిడ్జిల్ ఫిబ్రవరి 10(లోకల్ గైడ్): జడ్చర్ల పట్టణంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో పోలేపల్లి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ గౌడ్ కుమారుడు దేవన్ష్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యంగా, విద్యలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే బిగ్ ఫైట్ అశ్వారావుపేట మున్సిపల్ కురుక్షేత్రం




ఎవరిని వరిస్తుందో పుర పీఠం?

అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. తొలిసారిగా మున్సిపాలిటీగా రూపాంతరం చెంది ఎన్నికలు జరుపుకుంటున్న వేళ పట్టణం రాజకీయ సెగతో అట్టుడుకుతోంది. మొత్తం 22 వార్డులకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో నేడు ఓటర్లు తమ తీర్పును వెలువరించనున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య పోరు 'ఢీ అంటే ఢీ' అనే స్థాయికి చేరింది. హోరాహోరీగా రాజకీయ వ్యూహాలు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి రాజకీయ పార్టీలు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ప్రచారాన్ని హోరెత్తించాయి. అశ్వారావుపేట మున్సిపాలిటీ పీఠాన్ని దక్కించుకోవడం ఇటు కాంగ్రెస్‌కు, అటు బిఆర్ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. 8 మరియు 6వ వార్డుల నుండి చైర్మన్ అభ్యర్థులు బరిలో ఉండటంతో ఆ వార్డులపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రచార గడువు ముగిసిన తర్వాతి నుండి పట్టణంలో తెరవెనుక రాజకీయాలు జోరందుకున్నాయి. అధికార పార్టీ భారీగా నగదు పంపిణీ చేస్తోందని, ఒక్కో ఓటు విలువ ఏకంగా రూ. 5,000 వరకు పలుకుతోందని పట్టణంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. గెలుపు కోసం పార్టీలు ఎంతటి వ్యయానికైనా వెనుకాడడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. పట్టణ ప్రజల్లో రాజకీయాలపై ఉత్సాహం ఉన్నప్పటికీ, కొన్ని సమస్యలు వారిని ఆగ్రహానికి గురిచేస్తున్నాయి. పట్టణంలో గూడు లేని పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్య జటిలమైంది. గతంలో 300 ఇళ్ల కూల్చివేత అంశం ఇప్పుడు ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా మారింది. దీనిపై బాధితులు అధికార పార్టీపై తీవ్ర అసహనంతో ఉన్నారు. ఏళ్లుగా సాగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు, దుమ్ము ధూళితో నిండిన రోడ్లు ప్రజల ఆరోగ్యానికి శాపంగా మారాయి. గత పదేళ్ల మా హయాంలోనే పట్టణం అభివృద్ధి చెందిందని, ఇప్పుడు అధికార పార్టీ వైఫల్యాలే మా విజయానికి సోపానాలు అని బిఆర్ఎస్ ధీమా వ్యక్తం చేస్తోంది. మేము అధికారంలో ఉన్నాం మా ద్వారానే మరిన్ని నిధులు వచ్చి పట్టణం బాగుపడుతుంది అంటూ కాంగ్రెస్ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. అయితే, ఎన్నికల సమయం రాగానే కురిపించే వాగ్దానాల వర్షం నమ్మితే నట్టేట మునిగినట్లేనని ప్రజలు భావిస్తున్నారు. ఈ పోరులో కాంగ్రెస్, బిఆర్ఎస్ తో పాటు బిజెపి, సిపిఐ, సిపిఎం, జనసేన మరియు స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. నేడు పట్టణ ప్రజలు వేసే ఓటు ఎవరి భవిష్యత్తును ఎలా మారుస్తుందో మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందో తెలియాలంటే ఫలితాల వరకు వేచి చూడాల్సిందే!

# నూతన గుడి నిర్మాణానికి విరాళం

వెంకిర్యాల లక్ష్మీదేవుని పల్లి గౌడ సంఘం నుండి గుడికి 40,000 విరాళం



( లోకల్ గైడ్ షాద్ నగర్)గ్రామ అభివృద్ధితో పాటు ధార్మిక కార్యక్రమాలకు తమ సహకారాన్ని చాటుకుంటూ వెంకిర్యాల లక్ష్మీదేవుని పల్లి గౌడ సంఘం వారు గుడి అభివృద్ధికి 40,000 (నలభై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.గుడి అభివృద్ధి, భక్తుల సౌకర్యాల పెంపు లక్ష్యంగా ఈ విరాళం ఎంతో ఉపయోగపడుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సంఘంగా ముందుకు వచ్చి ధార్మిక సేవలకు తోడ్పాటు అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ "సంఘంగా ఐక్యంగా గుడి అభివృద్ధికి సహకరించడం ఆదర్శనీయం. గౌడ సంఘం సేవాభావం ప్రశంసనీయం" అని అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతమంది సంఘాలు చేయాలని, వెంకిర్యాల లక్ష్మీదేవుని పల్లి గౌడ సంఘం వారి సహకారం గుడి అభివృద్ధికి శాశ్వతంగా నిలుస్తుందని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.చివరగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు వెంకిర్యాల లక్ష్మీదేవుని పల్లి గౌడ సంఘం వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ పోలింగ్ స్టేషన్లో పరిశీలన

ఓటర్లు భద్రంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన.

జిల్లా అదనపు ఎన్నికల అధికారి ,నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి .శరత్ చంద్ర



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10.(లోకల్ గైడ్ ). 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా, ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఓటర్లు భద్రంగా , స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరి

జిల్లా ఎన్నికల అధికారి-కలెక్టర్ డాక్టర్ సత్య శారదా....వెల్లడి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్, నేడు మున్సిపాలిటీ ఎన్నికలు వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు. అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు :ఓటర్ గుర్తింపు కార్డు.ఆధార్ కార్డు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు.ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్.కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు.డ్రైవింగ్ లైసెన్స్.పాన్ కార్డు.ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ కుల ధృవీకరణ పత్రాం.భారతీయ పాస్‌పోర్టు.ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్‌కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు.ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు.దివ్యాంగుల గుర్తింపు కార్డు.పట్టాదార్ పాస్ పుస్తకం.రేషన్ కార్డు.ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్,స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డుఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు.ఓటర్ స్లిప్ తో పాటుపై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజలకు తెలియజేశారు.

## శ్రీ అభయ అంజయనేయ స్వామి గుడికి కీ విరాళం



ఖమ్మం జిల్లా, కారేపల్లి: లోకల్ గైడ్, ఫిబ్రవరి 10 : సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ, తూలిస్యతండా గ్రామంలో శ్రీ అభయ అంజనేయ స్వామి గుడి పహరి నిర్మాణానికై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా రాములు హిరని దంపతుల కుమారుడు భూక్యా మహేష్ సింగరేణిఎ ఉద్యోగి వారు పహరి నిర్మాణానికి 50,000 / రూపాయలు గ్రామస్తుల ఆధ్వర్యంలో సర్పంచ్ చేతుల మీదుగా, గుడి నిర్మాణాన ధాత ఎస్. ఎన్ నాయక్, కీ అందజేసినారు చేసినారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు గుగులోత్ లచ్చిరాం, వంకుడోత్ హోర్జ్యా, పాలతీయ లక్ష్మణ్ , శివాజీ, లక్క , కోట, బానోత్ రాములు, శ్రీను, భూక్యా కాసనా , రాంజీ, డొనేట్ చేసిన వారికీ గ్రామస్తులు అభినందనలు తెలిపినారు.

## హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు ప్రైవేటు బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్ న్యూస్): వరంగల్ జిల్లా పర్వతగిరి ప్రాంతంలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బస్ డ్రైవర్ల కు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనము నడిపితే కఠినంగా వ్యవహరిస్తామని ఇన్స్ స్పెక్టర్ పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 34వార్డులకు సోమవారం మంగళవారం పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారి సంపత్ రెడ్డి తెలిపారు. 34వార్డుల్లో 68పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.పట్టణంలోని బజార్ ఏరియా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఆర్ఓలు,ఏ ఆర్ఓలు,ఓపిఓ లు మధ్యాహ్నం 3గంటలకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు.ఎన్నికల విధుల్లో సుమారు 340మంది పోలింగ్ సిబ్బందితో పాటు సింగరేణి సంస్థ ఎస్అండ్‌పిసి,ఇతర ప్రభుత్వ శాఖల నుండి సిబ్బందిని ఎన్నికల విధుల్లో నియమించారు.బుధవారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరగనుంది.కాగా వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పోలింగ్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులను తరలించారు.పోలింగ్ స్టేషన్ ల వద్ద సుమారు100మీటర్ల వరకు బౌండరీ లైన్ లను ఏర్పాటు చేసారు.అదేవిధంగా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద144 సెక్షన్ అమల్లో ఉన్నట్లు తెలిపారు.ఈ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎల్ కృష్ణ,రూరల్ సిఐ సిహెచ్ హనోక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశాం

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిక్ట్ భూషణ్ రిసెప్షన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ , ఏర్పాట్లను పర్యవేక్షణ.

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్







నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్) మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములో ఏర్పాటుచేసిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారుముందుగా సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఎలాంటి తేడా లేకుండా నిర్వహించాలని, అన్ని విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు .బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పిఓ డైరీ జాగ్రత్తగా రాయాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఉదయం 6:45 గంటలకు ఏజెంట్ల ఎదురుగా బ్యాలెట్ బాక్స్ ను తెరవడం చేయాలన్నారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ నెల 11 న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, జిల్లాలోని 6 మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, 161 వార్డులకు సంబంధించి473 పోలింగ్ కేంద్రాలలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరగనుందని హాలియా మున్సిపాలిటీ లోని 10 వ వార్డు ఎన్నిక ఏకగ్రీవం అయినందున అక్కడ ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. 3 లక్షల 9 వేల 97 మంది ఓటర్లు మున్సిపల్ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకొనున్నారని, ఇందుకుగాను ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించామని, ఓటరు చీటీలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సవ్యంగా నిర్వహించేందుకు సిబ్బందిని నియమించడంతోపాటు, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగిందని, డిఆర్సి కేంద్రాల ద్వారా పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు 2855 మంది సిబ్బంది సేవలను వినియోగించుకోవడం జరుగుతున్నదని, వీరందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. డిఆర్సి కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిబ్బందికి బస్సులు ఏర్పాటు చేసి పంపిస్తున్నట్లు చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించామని, గత మున్సిపల్ ఎన్నికల్లో 79.5% ఓట్లు పోల్ కాగా, ఇటీవలి గ్రామపంచాయతీ ఎన్నికల్లో 89% ఓట్ల పోలయ్యాయని, పోలింగ్ ను పెంచేందుకు గాను అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని, ముఖ్యంగా ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఆడియో క్లిప్ ద్వారా ఓటు వేసే విధంగా అవగాహన కల్పిస్తున్నామని, ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేసేలా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు . నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి ఆర్జాల భావి వద్ద ఉన్న ఎస్ డబ్ల్యుసి గోదాంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఓట్ల లెక్కింపు , దేవరకొండ, చండూరు చిట్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఎస్ఎల్బీసీ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హాలియా మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని మిర్యాలగూడ అవంతిపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ చేర్పరు. సోమవారం సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ప్రచారం ముగిసినందున ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి బృందాలు చురుకుగా పనిచేస్తున్నాయని, ఎక్కడైనా డబ్బు, మద్యం పంపిణీ జరుగుతున్నట్లయితే తక్షణమే స్పందించి సీజ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులను జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీ ఓటర్లు అందరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు స్ట్రైకింగ్ ఫోర్స్ తో పాటు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సును, ఇతర పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని, 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా 60 పోలింగ్ కేంద్రాలను సమస్యత్మకు పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని,ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే స్పందించే విధంగా బందోబస్తు ప్రణాళిక రూపొందించమన్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ను దృష్టిలో ఉంచుకొని 400 మందిని బైండోవర్ చేయడం జరిగిందని ,ప్రస్తుతం పరిస్థితి తమ కంట్రోల్ లో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో సోమవారం నాలుగన్నర కేజీల సిల్వర్ ను, 120 లీటర్ల ఆల్కహాల్ ను సీజ్ చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు .ఓటర్లను ప్రభావితం చేయకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని, సమస్యాత్మక వార్డుల వద్ద అదనపు సిబ్బందిని నియమించామని, దీంతోపాటు, సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా కూడా పర్యవేక్షణ చేస్తున్నట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని, ఏవైనా సమస్యలు ఉంటే 100 నంబర్ కు డయల్ చేయాలని ఆయన కోరారు .స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,ఇతర అధికారులు ఉన్నారు .

# 12న జరిగే దేశవ్యాప్త సార్వతీక సమ్మెను జయప్రదం చేయండి



( లోకల్ గైడ్ షాద్ నగర్) ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు అన్నారు మంగళవారం నాడు స్థానిక దేవి గ్రాండ్ హోటల్లో కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన జరుగు దేశ వ్యాపిత సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులతో పాటు విద్యార్థులు, యువజనలు, మహిళలు, మేధావులు, సామాజిక తరగతులు భాగస్వాములు కావాలని కోరారు. మన దేశ స్వాతంత్ర్యాన్ని ,సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే 500 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతుందని ప్రకటించారని అన్నారు. రష్యా నుండి చమురు కొనుగోలు ఆపి అమెరికా చెప్పిన విధంగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం అన్యాయమని అన్నారు. ఒకవైపు ఆత్మనిర్భర భారత్ గురించి చెబుతూనే మరోవైపు భారత దేశంలోకి వచ్చే వస్తువులపై సంకాలను పూర్తిగా తొలగించడం ఈ దేశ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజల జీవితాలను విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడమేనని అన్నారు.ఈ ఒప్పందం అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలు, పాలు, పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయి. అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడి ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తుంది. మన మనదేశంలో మన వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3% శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుంది. మన దేశ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోల్చితే అమెరికా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలా చౌక. చౌకగా ఉత్పత్తి అయిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో మనదేశంలోకి విచ్చలవిడిగా వస్తాయి. మన రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే దారి లేక దివాళా తీస్తారు. 65% జనాభా ఆధారపడి ఉన్న మన వ్యవసాయ రంగం దివాళా తీస్తుంది. మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల పైన 18 శాతం పన్నులు అమెరికా విధిస్తుంది. మనదేశంలోకి దిగుమతులు ఇబ్బడి ముబ్బడిగా వస్తాయి. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు ఎరువుల మీద సబ్సిడీలు తగ్గించి ఎరువులు ధరలు పెంచుతున్నది. 2026-27 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో ఎరువులపై సబ్సిడీ తగ్గించింది. విత్తన చట్టం, విద్యుత్ చట్టాలలో మార్పులు చేస్తున్నది. విత్తనంపై రైతు హక్కు కోల్పోతాడు. విద్యుత్ చట్టం 2025 ద్వారా స్మార్ట్ మీటర్లు అమల్లోకి వస్తాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఉండదు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను రద్దుచేసి, పేదలకు ఉపాధి లేకుండా చేసే 2025 విబి- జీ రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చింది. కేంద్రం 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించింది. ఈ విధానాలకు నిరసనగా గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మలు దహనం చేయాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ కార్మిక వర్గం నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను గ్రామ, గ్రామాన నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ శివ ఎన్పిఆర్డి సంఘం జిల్లా అధ్యక్షులు భుజంగారెడ్డి రాజు నాయక్ ఆవాజ్ సంఘం నాయకులు మహమ్మద్ బాబు మహిళా సంఘం నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## కార్మిక వ్యతిరేకా లేబర్ కోడ్ల రద్దుకై

ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 10 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కార్డును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 న కార్మిక సంఘాలు తెలపెట్టిన దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని విజయవం పిలుపు నిచ్చారు.సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వో బీ సి కార్మికుల, హమాలి కార్మికుల వద్ద నిర్వహించిన ప్రచారంలో సీ పీ ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు భూక్య శివ నాయక్ వారు పాల్గొని మాట్లాడారు.పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల లాభాల కొరకు 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ఫిబ్రవరి 12 న జరిగే సమ్మెలో కార్మికవర్గం సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల సంఘం కార్యాలయాన్ని సందర్శించి మెమోరాండం సమర్పించిన

హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర విభాగం అధ్యక్షురాలు ధారా మౌనిక..




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్ ప్రతినిధి) జిల్లాల నుండి పనిచేసే ఉద్దేశ్యంతో హైదరాబాద్‌లో నివసిస్తున్న అనేక మంది ఓటర్లను మేము గమనించాము. వారు తమ ఓటు వేయడానికి చెల్లింపు సెలవు ఇవ్వాలని మేము కోరుడ మైనది.ఎన్నికల సంఘాన్ని టిఎస్ ఆర్టీసీ నుండి ప్రత్యేక బస్సు సేవలను ఏర్పాటు చేయాలని మేము కోరుతున్నాము, తద్వారా వారు తమ సొంత ప్రాంతాలకు వెళ్లి ఓటు వేయవచ్చు, ప్రయాణ సేవలు అందించినట్లయితే ఓటింగ్ శాతం పెరుగుతుంది...ఈ విషయాలపైఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించినందుకు ఎన్నికల సంఘానికి మేము కృతజ్ఞతలు తెలుపుచున్నాము..ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆర్ టి ఐ & హ్యూమన్ రైట్స్ ఆక్టివిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు దారా మౌనిక, జనరల్ సెక్రటరీ. వెంకట్ నరసింహ రెడ్డి, రాష్ట్ర అవగాహన కార్యక్రమం ఇన్‌ఛార్జ్ ఏ సాయి ప్రసాద్ రావు, రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఏ. సాయి వెంకట్ రావు, రాష్ట్ర ఇన్‌ఛార్జ్ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

## నేతాజీనగర్‌లో సేవా భారతి ఆధ్వర్యంలో -ఉచిత మెడికల్ క్యాంప్, 200 మందికి వైద్య సేవలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ సేవా భారతి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్‌ను ఎల్లమ్మ పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో రోజంతా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోజ్ చరణ్ ధూపే (బేరియాట్రిక్ సర్జన్ అండ్ లేజర్ కోలోప్రొక్టాలజిస్ట్, మేనేజింగ్ డైరెక్టర్, వెస్టిన్ హాస్పిటల్), డాక్టర్ మనోచరణ్, ఇతర డాక్టర్లు, సిస్టర్స్, ల్యాబ్ అసిస్టెంట్లు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ మెడికల్ క్యాంప్‌లో సుమారు 200 మంది ప్రజలు పాల్గొని బీపీ పరీక్షలు, రక్త పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. నేతాజీనగర్ కాలనీవాసులతో పాటు గోపీ నగర్, ప్రశాంత్ నగర్, డాక్టర్స్ కాలనీ తదితర పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పేదలకు ఈ తరహా ఉచిత వైద్య సేవలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు, డాక్టర్లు అభిప్రాయపడ్డారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నవారు హాస్పిటల్‌లో చికిత్స చేయించుకోవాలని డాక్టర్లు, సిస్టర్స్ సూచించారు. అలాగే ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేతాజీనగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు నరసింహులు, కృష్ణ ముదిరాజ్, ముకుంద రెడ్డి, ఆర్కే సాయన్న ముదిరాజ్, మండల కృష్ణ ముదిరాజ్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళా సోదరీ మణులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తు లో కూడా కొనసాగాలని చుట్టుపక్కల బస్తీల ప్రజలు ఆకాంక్షించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించిన సేవా భారతి యాజమాన్యానికి, పాల్గొన్న డాక్టర్లు, సిస్టర్స్, ల్యాబ్ సిబ్బందికి నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన..ఎస్.ఐ.వినయ్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో అవినీతి వెలుగులోకి వచ్చింది. మాదాపూర్ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ వినయ్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఒక కేసు విషయంలో సహకారం అందిస్తానని ఫిర్యాదుదారుడిని ఆశ చూపిన ఎస్ఐ వినయ్, ఇందుకు గాను రూ.50,000 లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ఫిర్యాదుదారుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, లంచం మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో దాడి చేసి వినయ్‌ను పట్టుకున్నారు. లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, ఎస్ఐ వినయ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనతో మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేగింది. ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం

–కీలక నాయకుల చేరికలపై విస్తృత చర్చ, పార్టీ బలోపేతంపై కార్యాచరణ సిద్ధం



శేరిలింగంపల్లి, (వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో శ్రీరామ్‌నగర్ డివిజన్‌కు చెందిన నాయకులు విజయ్ రెడ్డి, వారి బృందం బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు నాయకత్వంలో, మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో రానున్న రోజులలో పార్టీలోకి చేరబోయే కీలక నాయకుల చేరికలపై విస్తృతంగా చర్చించారు. అలాగే రాబోయే రోజులలో నిర్వహించనున్న పార్టీ కార్యక్రమాలు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించారు. ప్రజా సమస్యలపై పోరాటం, పార్టీ సంస్థాగత నిర్మాణం బలోపేతం, కార్యకర్తల సమన్వయంపై నాయకులు దృష్టి సారించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ విజయదిశగా ముందుకెళ్తోందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## ప్రశాంత ఎన్నికలకు.. పటిష్ట బందోబస్తు.

- గొడవలు, ఘర్షణలు జరగకుండా పోలీసుల నిఘా
- సమస్యాత్మక ప్రాంతంలో కట్టుదిట్టంగా ఏర్పాట్లు.
- తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య.



లోకల్ గైడ్/తాండూర్: మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు 250 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఇప్పటికే అప్రమత్తమయ్యామన్నారు. తాండూర్ మున్సిపల్ పరిధిలోని సున్నిత ప్రాంతాలను గుర్తించి అక్కడ అదనపు పోలీస్ బలగాలను నియమించినట్లు తెలిపారు.ముఖ్యంగా మున్సిపల్ పరిధిలోని 15 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అదనపు బలగాలను మోహరించి ప్రత్యేక నిఘా పెట్టినట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రల వద్ద స్పెషల్ పోలీసులతోపాటు క్యూఆర్టి బృందాలు, మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే, పోలింగ్ రోజున మద్యం అమ్మకాలపై నిషేధం అమలు చేయడంతో పాటు, అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేపట్టామన్నారు. ఈ మేరకు ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కాగాఓటర్లు భయాందోళన లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని విభాగాలు, సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ఒత్తిళ్లకు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి ఆత్మహత్య.!

- నువ్వెట్ల గెలుస్తావో చూస్తామంటూ బెదిరింపులు!
- పదవి పోతుందన్న భయంతో నాడు దేశంలో ఎమర్జెన్సీ.
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కో రెడ్డి కిషోర్ రెడ్డి.



లోకల్ గైడ్/తాండూర్: కాంగ్రెస్ పార్టీ ఒత్తిళ్లకు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల మహదేవప్ప బలవన్మరణానికి పాల్పడ్డాడనీ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోరెడ్డీ కిషోర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం తాండూర్ పట్టణంలోని బిజెపి సీనియర్ నాయకులు.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మక్తల్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గెలుపు తథ్యం అనే విషయాన్ని జీర్ణించుకోలేక, కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రమైన ఒత్తిళ్లకు గురి చేశారని అన్నారు. అంతేకాకుండా బహిరంగంగా దూషించడమే కాకుండా నువ్వు ఎట్లా గెలుస్తావో ఎలా ముందుకు సాగుతావోనని బెదిరింపులకు పాల్పడ్డారని వ్యాఖ్యానించారు. వీటన్నిటిని భరించలేక మహాదేవప్ప ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికలకు ఒక రోజు ముందు ఇలాంటి ఘటన యావత్ తెలంగాణ ప్రజలను దిగ్భ్రాంతి గురి చేసిందని వాపోయారు.గతంలో కూడా తన పదవి పోతుందనే భయంతో నాటి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశాన్ని ఎమర్జెన్సీ లోకి నెట్టిన దుర్మార్గపు చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఇలాంటి నీచపు రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్, మనోహర్రావు, విజయ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు..

ఓటర్లు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి..

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట లో బుధవారం రోజున నేడు నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 42 వార్డులు ఉండగా, 51,224 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందులో వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో 12 వార్డులు 10,526 మంది ఓటర్లు, నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు 40,698 మంది ఓటర్లు, ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 30 పోలింగ్ లొకేషన్లలో 80 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు అందులో 60 నర్సంపేట, 20 వర్ధన్నపేట పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. వీటిలో 22 సున్నితమైన, 27 సమస్యాత్మక 06 హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టామని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. అయితే, అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. వోటింగ్ శాతం పెంచడానికి నర్సంపేటలో 2, వర్ధన్నపేటలో 2 ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒకటి గ్రీన్ పోలింగ్ బూత్ కాగా, మరొకటి మున్సిపాలిటీ పరిధిలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్ అని అన్నారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 96 మంది ప్రిసైడింగ్ అధికారులు, 286 మంది ఇతర పోలింగ్ అధికారులు (రిజర్వ్‌తో కలిపి) నియమించామని చెప్పారు.190 మంది పోలీసు అధికారులు సిబ్బందిని నియమించినట్లు తెలిపారుఅదేవిధంగా 18 మంది రిటర్నింగ్ అధికారులు, 18 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని, కౌంటింగ్ సిబ్బందిని ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించినట్లు వెల్లడించారు.కౌంటింగ్ నిర్వహణ కోసం జిల్లాలో రెండు కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి నోటిఫై చేసినట్లు తెలిపారు. వర్ధన్నపేట మున్సిపాలిటికి వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయంలో, నర్సంపేట మున్సిపాలిటీకి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంగణాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.బ్యాలట్ బాక్సులు, బ్యాలట్ పేపర్లు సహా ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ పూర్తయ్యిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై పర్యవేక్షణ కోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 7 జోనల్ అధికారులు, 4 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 6 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్-ఎస్‌టీలు) ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ నిబంధనలు అమలులో ఉన్నాయని,ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బుధవారం ఉదయం పోలింగ్ జరిగే మున్సిపాలిటీ ప్రాంతాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి అర్హత కలిగిన ఓటరు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగస్వాములవ్వాలని కలెక్టర్ కోరారు.ఎన్నికల నిర్వహణలో ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికార యంత్రాంగం సమన్వయంతో సహకరించి మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విజ్ఞప్తి చేశారు.

# మున్సి'పోల్ కు'సర్వం సిద్ధం

- ఉదయం7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్.
- పోలింగ్ ఏర్పట్లలో నిమగ్నమైన అధికారులు.
- ప్రశాంతంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ.
- డీఆర్సీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

లోకల్ గైడ్/తాండూర్: మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.నేడు జరిగే ఓటింగ్ కోసం అధికార యంత్రాంగం సైతం ఏర్పాట్లు చేసింది. తాండూరు మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని సెయింట్ మార్క్స్ హై స్కూల్ లో డీఆర్సీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.మంగళవారం ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది కేంద్రానికి చేరుకున్నారు. డిఆర్వో మంగీలాల్, ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ తారా సింగ్, ఇతర అధికారులు పోలింగ్ సామాగ్రి పంపిణీలను పర్యవేక్షించారు.



ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

మరోవైపు తాండూరులోని డీఆర్సీ కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించి పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తాండూరు మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని 36 వార్డులకు గాను 117 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు.మొత్తం తొమ్మిది జోన్లలో అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసుకుని సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బ్యాలెట్ పత్రాలు, బాక్సులు జాగ్రత్తగా చెక్ చేసుకొని సర్దుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ తర్వాత పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటింగ్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జాగ్రత్తలు సూచించారు. ఏమైనా లోపాలు అనుమానాలు కలిగితే అధికారులను సంప్రదించి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పార్కింగ్ ప్రదేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## దళితునిపై దాడి అమానుషం.

- నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.
- కెవిపిఎస్ ,దళిత సంఘ నాయకుల డిమాండ్.
- తాండూర్ డిఎస్పి కి వినతిపత్రం అందజేత.



లోకల్ గైడ్/తాండూర్: దళితులపై దాడులు అమానుషమని.. వెంటనే దాడులకు పాల్పడిన నిందితుల పైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ ,దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తాండూర్ డిఎస్పీ నర్సింగ్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ,ప్రజాసంఘ నాయకులు మాట్లాడుతూ... బషీరాబాద్ మండల పరిధిలోని ఎక్మయి గ్రామానికి చెందిన కర్రే మంజునాథ్,వార్డ్ మెంబర్, మరికొంతమంది కలిసి అదే గ్రామానికి చెందిన సర్పంచ్ ఇంటి దగ్గరికి వెళ్లి మన గ్రామానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన అంగన్వాడి భవనంను ఊరికి దూరంగా కాకుండా గ్రామంలోనే నిర్మించాలని అడగడానికి వెళ్లారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్...భర్త మధుసూదన్,ఉప సర్పంచ్ వెంకటయ్య,మరి కొంతమంది కలిసి ముకుమ్మడిగా కక్ష గట్టి నువ్వెంతరా వార్డ్ మెంబర్ అయినంత మాత్రాన మా దగ్గరకు వచ్చి అడుగుతావురా మీరెంతో మీ కులం అంత అని బహిరంగంగా తిట్టి మా ఇష్టం వచ్చినట్టు దూషించారు.అంతే కాకుండా ఎక్కడైనా కడతాం అని అందరి ముందు అవమానపరిచి అసభ్య పదజాలంతో కులం పేరుతో దూశించి,కర్రె మంజునాథ పై దౌర్జన్యం చేసి దాడి చేసి చేశారు. తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితునికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి,కే శ్రీనివాస్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు బుగ్గప్ప,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎం నర్సింలు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,కృష్ణ,కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎడ్ల సురేష్,కెవిపిఎస్ పెద్దముల్ మండల అధ్యక్షులు కోళ్ల గోపాల్,కమల్ కుమార్,అర్జున్,విజయ్, నర్సింలు,శ్రీమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కై పకడ్బందీ ఎర్పాట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్ న్యూస్):మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. నేడు ఉమ్మడి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపల్ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం 1100 పైగా పోలీసులను వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపిల తో పాటు ఐదుగురు అదనపు డిసిపిలు4మంది, ఏసిపిలు 11మంది, ఇన్స్పెక్టర్లు125 మంది, ఎస్.ఐలు 113 మంది, ఏ.ఎస్.ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు 515, హోంగార్డ్స్ 226 మంది వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సుమారు 168 సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని. ఎన్నిక వేళ అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించడం జరిగిందని,ఎన్నికలు జరిగే ప్రతి మున్సిపల్ పరిధిలో ఒక ఏసిపి స్థాయి అధికారిని ఇంచార్జ్‌గా వుంటారని.రూటు మొబైల్స్ టీంలు, షాడో పార్టీలు,ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్.ఐ/ఏ.ఎస్.ఐతో పాటు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు విధులు నిర్వహిస్తారని, మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఎన్నిక వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమచారం అందితే తక్షణమే పోలీసులకు సమచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## మరుగుదొడ్ల దుర్వాసనకు చెక్.

## - లోకల్ గైడ్ తెలంగాణ వార్తకు స్పందన.


లోకల్ గైడ్ తెలంగాణ
www.localguidenews.com
Page 6 - 10 Feb 2026
కంపు కొడుతున్న మరుగుదొడ్లు.
- దుర్వాసనతో విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు.
- పట్టించుకోని ప్రిన్సిపాల్.
- గొట్లపల్లి ఆదర్శ పాఠశాలలో మరుగుదొడ్ల దుస్థితి.



లోకల్ గైడ్/తాండూర్: మరుగుదొడ్ల దుర్వాసనకు అధికారులు చెక్ పెట్టారు. సోమవారం కంపు కొడుతున్న మరుగుదొడ్లు అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి ఉన్నతాధికారులు స్పందించి, వాటిని శుభ్రం చేయించారు. పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి ఆదర్శ పాఠశాల-కళాశాలలో మరుగుదొడ్ల నిర్వహణపై పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్నారని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందిపై ఆగ్రహించారు. ఈ మేరకు, లోకల్ గైడ్ తెలంగాణ పత్రికలో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించి మరుగుదొడ్లను శుభ్రం చేయించారు.

## దయాకర్ రెడ్డిపై ఆరోపణలు అవాస్తవం

## బాధితురాలు మమత చైతన్య నగర్ గ్రామ సర్పంచ్ వెల్లడి



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లాప్రతినిధి:వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలో బీఆర్ఎస్ నాయకుడు దయాకర్ రెడ్డిపై వచ్చిన ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని, తమను ఎవరూ నిర్బంధించలేదని ప్రమాదంలో గాయపడిన మమత ఆమె కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. బాధితులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.మంగళవారం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, తాము ఎప్పటిలాగే ముబారక్ పూర్ గ్రామంలో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు.నిర్బంధం అనేది అబద్ధంతమను ( ఎల్లప్ప మమత గోపి ) రహస్య ప్రదేశంలో బంధించారనే వార్తలను మమత తీవ్రంగా ఖండించారు. మమ్మల్ని ఎవరూ బంధించలేదు. చైతన్య నగర్ వెళ్తే అక్కడి వారు తమపై దాడి చేస్తారనే భయంతోనే మేము వెళ్లలేదు తప్ప, దయాకర్ రెడ్డి మమ్మల్ని బంధిచలేదు. అసలు మేము దయాకర్ రెడ్డి వద్ద పని చేయడం లేదు, వేరే వారి వద్ద కూలీ పనులకు వెళ్తున్నాం అని ఆమె వివరించారు.గంగమ్మ ఆరోపణలపై క్లారిటీగంగమ్మ చేసిన ఆరోపణల గురించి స్పందిస్తూ.. గంగమ్మ భర్త ఎల్లప్ప కూడా ప్రస్తుతం తమతోనే ఉన్నారని, వారంతా క్షేమంగానే ఉన్నారని తెలిపారు. గంగమ్మ తన భర్తతో గొడవపడి గ్రామానికి వెళ్లి, వ్యక్తిగత కారణాలతో ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసి ఉండవచ్చని వారు అభిప్రాయపడ్డారు.సర్పంచ్ వివరణచైతన్య నగర్ గ్రామ సర్పంచ్ కూడా ఈ విషయంపై స్పందించారు. నిర్బంధంలో ఉన్నారన్న సమాచారంతో తాను స్వయంగా వచ్చి పరిశీలించానని, కానీ ఇక్కడ ఎవరినీ ఎవరూ బంధించలేదని ఆయన స్పష్టం చేశారు. కార్మికులు తమ ఇష్టప్రకారమే ఉంటూ, రోజువారీ పనులు చేసుకుంటున్నారని, అనవసరంగా ఈ విషయాన్ని వివాదం చేయవద్దని కోరారు.రాజకీయ కక్షలతోనే దయాకర్ రెడ్డిపై ఇలాంటి అట్రాసిటీ కేసు నమోదు చేయాలనడం సబ్బు కాదన్నారు. ఆమె చేసిన ఆరోపణలు అవాస్తవమని తెలిపారు.

# జిల్లాలోని మున్సిపల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిసిపి.

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు....

మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా లోని బెల్లంపల్లి,రామకృష్ణ పూర్,మంచిర్యాల మున్సిపాలిటీ పరిధులలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాలను మంచిర్యాల,బెల్లంపల్లి ఏసిపి లు ఆర్ ప్రకాష్,రవికుమార్,మంచిర్యాల పట్టణ సిఐ ప్రమోదరావు,మందమర్రి సీఐ రమేష్,శ్రీరాంపూర్ సిఐ శ్రీలత,వలువురు పోలింగ్ అధికారులతో కలిసి మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా డీసీపీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పాఠశాలలోని గదుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏర్పాట్లను పరిశీలించి ఓటర్లు తమ ఓటు వినియోగించుకునే గదుల్లో విద్యుత్ వెలుగు స్పష్టంగా ఉండాలని,గాలి వెలుతురు స్పష్టంగా వచ్చేలా ఉండాలని,అదేవిధంగా తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు.ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు.పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్‌లతో పాటు,పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లో వాటి భద్రత,సీసీ కెమెరాల ఏర్పాటు,ఆర్మ్ గార్డులు,సెన్ షిఫ్ట్‌లు,కౌంటింగ్ సమయంలో ఎవరికీ అనుమతి ఇవ్వాలి,తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు.ఏర్పాట్ల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని,ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తుందని డిసిపి తెలిపారు.



## 304 విడిచివేసిన వాహనాల ఆన్‌లైన్ వేలం ప్రతిపాదన

-సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ ప్రకటన



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం, బౌరంపేట్‌లో వివిధ కంపెనీలకు చెందిన మొత్తం 304 విడిచివేసిన, వదిలి వేసిన వాహనాలను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించేందుకు ప్రతిపాదిస్తున్నట్లు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, ఆర్.ఐ.ఎన్. వీరలింగం తెలిపారు. సైబరాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ చట్టం-2004లోని సెక్షన్ 6(2), 7, హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టంలోని సెక్షన్ 39, 40, 41 ప్రకారం ఈ వాహనాలను వేలం వేయడానికి పోలీసులకు పూర్తి అధికారం ఉన్నట్లు తెలిపారు. ఈ వాహనాలపై ఎవరికైనా యాజమాన్య హక్కులు లేదా ఇతర అభ్యంతరాలు ఉన్నట్లయితే, ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి ఆరు నెలల లోపు సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకుని తమ వాహనాన్ని తీసుకోవచ్చని సూచించారు. నిర్దిష్ట గడువు లోపు ఎలాంటి దావాలు రాకపోతే, ఈ వాహనాలను పబ్లిక్, ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించనున్నట్లు స్పష్టం చేశారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం, బౌరంపేట్‌లో లభ్యమయ్యే వాహనాల పూర్తి వివరాలు ఎన్.వీరలింగం, ఎమ్.టి.ఓ-2, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సెల్ నెం. 8712663357) వద్దవేక్షణలో ఉన్నాయని తెలిపారు. అలాగే, వాహనాలకు సంబంధించిన పూర్తి సమాచారం సైబరాబాద్ పోలీస్ అధికారిక వెబ్‌సైట్ www.cyberabadpolice.gov.in లో కూడా అందుబాటులో ఉందని వెల్లడించారు.

## శివరాంపల్లి పిల్లర్ నెంబర్ 274 వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కరించండి.



రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 10, (లోకల్ గైడ్ ): శివరాంపల్లి పీవీ ఎన్ ఆర్ ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 274 వద్ద నిత్యం ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించాలని ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మంగళవారం రాజేంద్ర నగర్ ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ బస్టాప్ ఉండటంతో పాటు యూ టర్న్ కూడా ఉండటంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, దీని వల్ల తరచూ ప్రమాదాలు కూడ జరుగుతున్నాయని ఇన్స్పెక్టర్ సి హెచ్ రాజుకు వివరించారు. అదే విధంగా పిల్లర్ నెంబర్ 271 నుంచి 277 వరకు సర్వీస్ రోడ్డులో వ్యాపార సముదాయాలకు వచ్చే వాహనదారులు రోడ్డ పైనే అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేస్తుండటం ట్రాఫిక్ సమస్యతో కాలనీ వాసులకు, ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారికి ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. ఫుట్ పాత్ వ్యాపారుల వల్ల చాలా సమస్య ఉత్పన్నమవుతుందని అసోసియేషన్ అధ్యక్షులు పి. వెంకటేష్, ఉపాధ్యక్షులు డి అంజనేయులు, కార్యదర్శి ఎస్. శ్రీనివాస్, గణేష్ లు ఇన్స్పెక్టర్ కు వివరించారు. పలుమార్లు ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా వ్యాపారస్తులకు చెప్పిన పట్టించుకోవడంలేదని తెలిపారు. సమస్యను విన్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్న ప్రాంతాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

## రౌడీషీటర్లకు జగద్గిరిగుట్ట పోలీసుల హెచ్చరిక



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి ప్రస్తుత కార్యకలాపాలపై విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ వెంకటేశం మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, నేరాలకు పాల్పడినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సుల భద్రతకు సంబంధించి పటిష్ట చర్యలు...కలెక్టర్

ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు....సిపి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్ న్యూస్):రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎన్నికల వ్యయ పరిశీలకులు శివకుమార్ నాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించనున్న మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి చేపట్టిన పంపిణీ ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన సన్నాహాలు,స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఎన్నికల సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలింగ్ సామగ్రి సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించిన పరిశీలకులు, లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద చేపట్టిన భద్రతా చర్యలను పరిశీలించి, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సుల భద్రతకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల వ్యయ నియంత్రణ, నియమ నిబంధనలు కచ్చితమైన అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లుచేసుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ ఉమారాణి, జిల్లా ఎస్పీ అభిషేక్ అధికారి భార్గవలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి,ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క క్షణం అజాగ్రత్త జీవితాంతం విషాదం

-ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ డీసీపీ- రంజన్ రతన్ కుమార్ తెలిపారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌రూట్, సిగ్నల్ దాటేయడం, హెల్మెట్, సీటుబెల్ట్ లేకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు, పిలియన్ రైడర్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా, పీయూసీ పత్రాలు లేకుండా ప్రయాణించడం నేరమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పైన భయంతో కాకుండా ప్రాణాలను కాపాడే భద్రతా చర్యలుగా భావించాలని అన్నారు. ప్రతి వాహనదారుడు క్రమశిక్షణతో ప్రయాణిస్తే తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడిన వారవుతారని తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనుల పై తనిఖీలు, చట్టపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు.

## గిరిజన సంక్షేమ శాఖలో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు అవగాహన



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 10 .(లోకల్ గైడ్ )గిరిజన సంక్షేమ శాఖ దేవరకొండ డివిజన్లోని 8 విద్యాసంస్థలు, ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలు యందు విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు మొత్తం 353 మంది ఎస్ఎస్సి 20 25 టి26, విద్య సంవత్సరం పరీక్షల పై అవగాహన మోటివేషన్ తరగతులు,పై టి సి తాటికల్ దేవరకొండ యందు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గిరిజన సహాయ అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాస్ పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై సూచనలు, సలహాలు ఇచ్చారు ..ఆయా సబ్జెక్టులపై సబ్జెక్టు నిపుణులు మెలకువలు నేర్పించారు. ఇంపాక్ట్ ఆర్గనైజేషన్ వారు పి. రవికుమార్ ,కే .సాయికుమార్, జి .అంజిరెడ్డి పాల్గొని విద్యార్థులకు టైమ్ మేనేజ్మెంట్ పై పరీక్షలపై ,పరీక్షలలో కలిగే హోలిస్టిక్ కెరియర్ గైడెన్స్ ,గోల్ సెట్టింగ్ పిల్లలకు నిష్పత్తి చేయడం జరిగింది. విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో స్పోర్ట్స్ ఆఫీసర్, వివిధ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతిగృహ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టినరోజు



( ఖమ్మంలోకల్) గైడ్ శుభాకాంక్షలు........ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆ దేవుడు దీవించాలని. ఉన్నత స్థాయిలో ఎదగాలని మంచి మనసుతో అందర్నీ ఆదరిస్తున్న అన్నగారికి అన్నగారి కుటుంబంలో అందరినీ ఆ దేవుడు చల్లగా దీవించాలని కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు,,మీ లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత.,ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి మేళ్లచెరువు నాగేశ్వరావు జిల్లా నాయకులు పొట్ట పెంజర వెంకటరత్నం మాదిగ తదితరులు పాల్గొన్నారు

## మారుతి కార్ సర్వీసింగ్ సెంటర్లో భారీ అగ్నిప్రమాదం.

ఉప్పర్ పల్లి లోని సర్వీసింగ్ సెంటర్లో రెండు కార్లు పూర్తిగా దగ్ధం.



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 10, ( లోకల్ గైడ్ ): రాజేంద్రనగర్ ఉప్పరపల్లిలో ని మారుతి కార్ సర్వీసింగ్ సెంటర్లో మంగళవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. తెల్లవారుజామున సుమారు నాలుగున్నర గంటల సమయంలో సర్వీసింగ్ సెంటర్ నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయి. అక్కడ ఉన్న అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది సర్వీసింగ్ సెంటర్ మేనేజర్ ఫైర్ స్టేషన్కు సమాచారం అందించారు. పగలు వ్యాపించిన నిమిషాల వ్యవధిలోనే సర్వీసింగ్ సెంటర్ లో నుంచి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. సర్వీసింగ్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఈ ప్రమాదంలో అక్కడ నిలిపి ఉంచిన రెండు కార్లు పూర్తిగా మంటల్లో దగ్ధమయ్యాయి.అగ్నిప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో మూడు ఫైర్ ఇంజన్లు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ లక్షల్లో ఆస్తి నష్టం సంభవించినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని ఫైర్ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (లోకల్ గైడ్),మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ కేంద్రంలోని ఓల్డ్ సిటీ 27వ వార్డు మిర్యాలగూడ రోడ్డు 22 వార్డ్,గొల్లగూడ 20 వార్డులో గల పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడిన జిల్లా ఎస్పీ , ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు భద్రతాపరంగా పలు కీలక సూచనలు చేశారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, పోలింగ్ సమయంలో పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, గుంపులపై నిరంతరం నిఘా ఉంచాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ల సక్రమంగా నిర్వహిస్తూ, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రం లోపల , బయట తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ నిర్వహించడం, వాహనాల రాకపోకలను నియంత్రించడం, అనవసర వ్యక్తుల ప్రవేశాన్ని కట్టడి చేయడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఎస్బి సీఐ రాము, టు టౌన్ సీఐ రాఘవ రావు,నల్లగొండ 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్.ఐలు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎలాంటి పొరపాట్లు రాకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

ఎన్నికల పరిశీలకులు మయాంక్ మిట్టల్.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎన్నికల పరిశీలకులు మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు మయాంక్ మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి సంబంధించి శ్రీఇందు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు పంపిణీ చేసిన ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్ మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ చెక్ లిస్ట్ ప్రకారం ఎన్నికల సామగ్రిని సరిచూసుకున్న తరువాతనే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి బయలుదేరి వెళ్లాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరిస్తూ విధులు బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. గడువు లోపు పోలింగ్ కేంద్రం లోనికి చేరుకున్న ఓటర్లకు సాయంత్రం 5.00 గంటలు దాటిన తరువాత కూడా ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రి పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని ఎన్నికల సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఎక్కడ కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా పక్కాగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఓటింగ్ సందర్భంగా గోప్యతను కాపాడేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని సరిగా ఉన్నాయని నిర్ధారణ చేసుకొని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి బయలుదేరాలని సూచించారు. ఏదైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, పోలింగ్ సిబ్బంది నిర్వహించే వారి విధులను క్షుణ్ణంగా వివరించారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని అన్నారు. శేరిగూడలో మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూమును పరిశీలించారు.మహేశ్వరం డిసిపి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి సంఘటనలు జరగకుండా భద్రత కల్పించడం జరుగుతుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్యూబాకు విమానసర్వీసులు కొనసాగుతాయి

- మెక్సికన్ ఎయిర్‌లైన్స్




మెక్సికో సిటీ : క్యూబాకు షెడ్యూల్ ప్రకారం విమాన సర్వీసులు కొనసాగుతాయని మెక్సికన్ ఎయిర్‌లైన్స్ సోమవారం ప్రకటించింది. రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు నిలిపివేయలేదని మెక్సికోలో క్యూబా రాయబారి యుజెనియో మార్టినెజ్ ఎన్రిక్వెజ్ పేర్కొన్నారు. "మెక్సికో నుండి క్యూబాకు విమాన సర్వీసులు నిలిపివేయలేదు. క్యూబాకు అనుసంధానంగా ఉన్న అన్ని విమానయాన సంస్థలు తమ విమానాలను షెడ్యూల్ ప్రకారం కొనసాగిస్తాయని ధృవీకరిస్తున్నాము" అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. క్యూబా ప్రభుత్వం ఆదివారం అంతర్జాతీయ విమానయాన సంస్థలకు నోటీసు (నోటమ్) జారీ చేసిన అనంతరం ఈ పకటన వెలువడింది. యుఎస్ 'చమురు ముట్టడి' కారణంగా ఫిబ్రవరి 10 నుండి క్యూబా విమానాశ్రయాలలో విమాన ఇంధనం ఖాళీ అయిందని నోటీసులో పేర్కొంది. దీంతో నెలరోజుల పాటు మార్చి11వ తేదీవరకు దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు ప్రభావితం కానున్నాయని తెలిపింది. నోటీసుకు ప్రతిస్పందనగా, విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను కొనసాగించడానికి అత్యవసర చర్యలను చేపట్టాయి. తన విమానం రౌండ్-ట్రిప్ సర్వీసును పూర్తి చేయడానికి తగినంత ఇంధనాన్ని తీసుకుని మెక్సికో నుండి విమానం బయలుదేరుతుందని వివా ఏరోబస్ ప్రకటించింది. హవానా నుండి మాడ్రిడ్ వెళ్లే విమానాల్లో ఇంధనం నింపుకోవడానికి డొమినికన్ రిపబ్లిక్‌లో సాంకేతిక సిబ్బందిని నియమించనున్నట్లు స్పెయిన్‌కు చెందిన ఎయిర్ యూరోప్, ఐబీరియాలు తెలిపాయి. క్యూబాకు తమ సేవలను నిలిపివేస్తున్నట్లు ఎయిర్ కెనడా ప్రకటించింది.

## ఇజ్రాయిల్ అధ్యక్షుడు పర్యటనకు వ్యతిరేకంగా ఆస్ట్రేలియాలో నిరసన ర్యాలీలు




కాన్‌బెర్రా : ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఇస్సాక్ హెర్‌జాగ్ అధికారిక పర్యటనను ఖండిస్తూ ఆస్ట్రేలియాలో పలు నగరాల్లో వేలాది మంది సోమవారం (ఫిబ్రవరి 9) నిరసన ర్యాలీలు చేశారు. పాలస్తీనా యాక్షన్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనలకు అధికారులు అనేక ఆంక్షలు విధించారు. అయినాసరే ఆంక్షల్ని అడ్డుకుని ఇజ్రాయిల్ అధ్యక్షుడి పర్యటనను ఖండిస్తూ వేలాది మంది పౌరులు ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. సిడ్నీలో పర్యటించనున్న హెర్‌జాగ్‌ని వెంటనే అరెస్టు చేయాలని, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ దౌత్య ఆహ్వానాన్ని ఉపసంహరించుకోవాలని వీరు డిమాండ్ చేశారు. ప్రధానంగా సిటీ హాల్ స్క్వేర్‌లో గుమిగూడిన నిరసకారులను చెదరగొట్టడానికి మూడు వేలమందికిపైగా అధికారులు, సిడ్నీ పోలీసులు మోహరించారు. మరోవైపు ఇజ్రాయిల్ ప్రధానికి ప్రాతినిధ్యం వహించము అనే నినాదంతో వెయ్యి మందికిపైగా విద్యావేత్తలు, సామాజిక నేతలు సంతకం చేసిన లేఖను ఆస్ట్రేలియన్ యూదు కౌన్సిల్ ప్రచురించింది. ఇజ్రాయిల్‌లో నరమేధానికి పాల్పడుతున్న యూదుల చర్యల్ని ఆస్ట్రేలియన్ యూదు కౌన్సిల్ తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయిల్ అధ్యక్షుడిని అతిథిగా ఆహ్వానించడం ఆస్ట్రేలియా మానవ హక్కుల పట్ల ఉన్న నిబద్ధతను దెబ్బతీస్తుందని మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ తెలిపింది.ఒకాగా, డిసెంబర్ 14 2025న సిడ్నీలోని బోండి బీచ్‌లో జరిగిన హనుక్కా కార్యక్రమంలో జరిగిన కాల్పుల్లో 15 మంది మృతి చెందారు. ఈ ఘటన తర్వాత ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఆహ్వానం మేరకు ఇజ్రాయిల్ అధ్యక్షుడు ఈ వారంలో నాలుగురోజుల పాటు ఆస్ట్రేలియాను సందర్శిస్తున్నారు.

## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం సమర్పించిన కాంగ్రెస్



న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు మంగళవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. తొలుత సభ మధ్యాహ్నం 2.00గంటల వరకు వాయిదా పడింది. సభ ప్రారంభమైన అనంతరం లోక్‌సభలో కాంగ్రెస్ చీఫ్ విప్ కోడికున్నిల్ సురేష్, పార్టీ విప్ మహ్మద్ జావేద్ అహ్మద్ అవిశ్వాస తీర్మానాన్ని సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్‌సింగ్‌కి అందజేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సి) ప్రకారం.. లోక్‌సభ సభ్యుడు స్పీకర్ తొలగింపు నోటీసును సెక్రటరీ జనరల్‌కు సుమారు 14రోజుల నోటీసుతో లిఖితపూర్వకంగా అందించవచ్చు. తీర్మానాన్ని సమర్పించిన అనంతరం కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోరు మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత (ఎల్‌ఒపి) రాహుల్‌గాంధీని అనేక సందర్భాల్లో మాట్లాడేందుకు అనుమతించకపోవడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. అనేక ప్రతిపక్ష పార్టీలు ఈ ఆందోళనకు మద్దతు తెలిపాయని అన్నారు. ఈ రోజు మధ్యాహ్నం 1.14 గంటలకు అవిశ్వాస తీర్మానాన్ని సమర్పించామని, 94(సి) నిబంధన ప్రకారం స్పీకర్ ఓంబిర్లాను తొలగించాలని కోరుతున్నామని అన్నారు. అవిశ్వాస తీర్మానంపై 119మంది సభ్యులు సంతకాలు చేశారు. వామపక్షపార్టీలు, కాంగ్రెస్‌తో పాటు ఆర్‌జెడి, సమాజ్‌వాది పార్టీ, డిఎంకెలు నోటీసుపై సంతకం చేశారు. అయితే తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు సంతకం చేసేందుకు నిరాకరించారు.ఎల్‌ఒపి రాహుల్‌గాంధీ కూడా సంతకం చేయలేదు. ఆయనను మాట్లాడేందుకు అనుమతించకపోవడం ప్రధాన అభియోగం. బిజెపి సభ్యుడు ఇద్దరు మాజీ ప్రధానులపై వ్యక్తిగత దాడులు చేశారని, ప్రతిపక్షాలు కోరినప్పటికీ స్పీకర్ ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని కూడా నోటీసులో పేర్కొన్నారు. ప్రధాని మోడీపై ఏదైనా ఊహించని చర్యకు పాల్పడే అవకాశం ఉందని తనకు కచ్చితమైన సమాచారం ఉందని స్పీకర్ సభలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. స్పీకర్ రాజ్యాంగ కార్యాలయాన్ని దుర్వినియోగం చేయడాన్ని సూచిస్తుందని నోటీసు తెలిపింది.

## ఢిల్లీలో క్షీణించిన గాలి నాణ్యతలు



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఇటీవలే అక్కడి వాతావరణం కొంత మెరుగు పడినప్పటికీ.. మంగళవారం ఢిల్లీలో ఎక్యూఐ స్థాయిలు క్షీణించాయి. ఢిల్లీలో ఎక్యూఐ స్థాయిలు 267 వద్ద నమోదయ్యాయి. దీంతో వీటి స్థాయిల్ని 'పూర్' కేటగిరీలో వర్గీకరించినట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) పేర్కొంది. కాగా, సిపిసిబి డేటా ప్రకారం ఢిల్లీలో ఆనంద్ విహార్ 317, బవానా 333 చాందినీ చౌక్ 280, ద్వారకా సెక్టార్ 8, 252, ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 192, నరేలా 277, పంజాబీ బాగ్ 277, ఆర్‌కె పురం 339, రోహిణి 335గా ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయి.

# సహజ గుణం



తెలుగులో ఇటీవల అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకం 'అమ్మ డైరీలో కొన్ని పేజీలు'. దీనికంటే ముందు 'నా ఇష్టం', 'విజయానికి ఐదు మెట్లు' లాంటివి బెస్ట్ సెల్లర్స్. అత్యధిక పునర్ముద్రణలు పొందినవాటిల్లో 'మహాప్రస్థానం', 'వేయి పడగలు' లాంటివి ఉంటాయి. పోటీ పరీక్షలకు చదవాల్సి వచ్చేవో, ఉపవాచకాలుగా నిర్దేశించినవో కూడా మంచి అమ్మకాలే సాధిస్తాయి. కానీ ఇవన్నీ మినహాయింపులు మాత్రమే. సాధారణంగా తెలుగు సాహిత్యంలో బాగా అమ్ముడైన పుస్తకాలంటే వేసిన వెయ్యి కాపీలు మిగలకుండా పోయినవే! ఇప్పుడా వెయ్యీ లేకుండా ఐదొందలు, మూడొందలు, ఆఖరికి వంద కాపీలు ముద్రించుకునే అవకాశం వచ్చింది. లక్ష కాపీలు అమ్ముడుపోవడం అనేది ఏ తెలుగు రచయితైనా కనే పగటి కల మాత్రమే. నిజంగానే లక్ష కాపీలు అమ్ముడైనా ఆ రచయితను మొత్తం తెలుగు జనాభాలో ఎంతమంది చదివినట్టు? సుమారు 0.1 శాతం! ఇలాంటి లెక్కల్నే ఆంగ్ల రచయితలకు అన్వయిస్తూ, "మీ పుస్తకాన్ని ఎవరూ చదవరు. ఇది అవమానించడం కాదు. ఇది లెక్కలపరమైన వాస్తవం" అంటారు పబ్లిషర్ స్టీఫెన్ స్పార్క్స్. ఆయన ప్రకారం, ఏ రచయిత వ్యాప్తి అయినా నామమాత్రమే. అందుకే గొప్పగా రాసివుండీ ఎవరూ చదవని రచయితల గురించి 'రైటర్స్ నో వన్ రీడ్స్' పేరుతో టంబ్లర్ పేజీ నడుపుతున్నాడు విల్ షోఫీల్డ్. ఈ రచయితలు గొప్ప రచయితలయ్యింది వాళ్ల అమ్మకాల వల్ల కాదు, వాళ్లది ఎంత ఒరిజినల్ రైటింగ్ అన్నదాన్నిబట్టి! "మరిచిపోయిన, నిర్లక్ష్యానికి గురైన, వదిలివేయబడిన, మరుగున పడిన, తక్కువగా అనువదింపబడిన రచయితలను వెలుగులోకి తేవడం..." అని షోఫీల్డ్ చెప్పింది తెలుగులోనూ చాలామంది రచయితలకు వర్తిస్తుంది. 'మహా వేధ' నవల రాసిన చివుకుల పురుషోత్తంను ఎవరైనా తలుచుకుంటున్నారా? కథకుడు అల్లం శేషగిరిరావుకు.. స్థాయికి తగిన గుర్తింపు ఉందా? తొలితరం యాక్టివిస్టు--రచయిత్రి కనుపర్తి వరలక్ష్మమ్మకు ఎన్ని విగ్రహాలు పెట్టారు? దళిత ఉనికితో కాకుండా నాగప్పగారి సుందర్రాజును గుర్తుచేసుకోవడం జరుగుతోందా? 'చెంఘిజ్‌ఖాన్'ను తెలుగు నేల మీద నిలబెట్టిన తెన్నేటి సూరికి ఎవరైనా హారతులు పడుతున్నారా? గుర్తింపు ఉన్న రచయితలు అనుకునేవాళ్లకు కూడా పెద్దలెక్కల్లో ఏ గుర్తింపూ లేనట్టే! ఇక అచ్చుకే 'నోచుకొని' రచయితల సంగతి? ప్రపంచ వ్యాప్తంగా విస్మరించలేని రచయిత అయిన ఫ్రాంజ్ కాఫ్కా రచనలు అతడు బతికివుండగా పెద్దగా అచ్చుకాలేదు. ఎమిలీ డికిన్సన్ కవిత్వమూ అంతే. 'నువ్వు లేని అద్దం' నవల ద్వారా కొత్త ఆసక్తికి కారణమైన చిత్రకొండ గంగాధర్ పుస్తకాలేవీ అతడు తన నలభైల్లో ఆత్మహత్య చేసుకోవడానికి ముందు అచ్చుకాలేదు. మరి చదువుతారన్న గట్టి హామీ లేనప్పుడు కూడా రచయితలు ఎందుకు రాస్తున్నారు? వాళ్లను నడిపించే ఆ జీవలక్షణం ఏమిటి? "నా రచనకు ఆరంభ బిందువు ఎల్లప్పుడూ ఒక పక్షపాతం, ఒక అన్యాయ భావనే... నేను రాస్తాను-- ఎందుకంటే బయటపెట్టవలసిన ఏదో అబద్ధం ఉంటుంది, చూపించ వలసిన ఏదో నిజం ఉంటుంది" అంటాడు జార్జ్ ఆర్వెల్. "ప్రతి వ్యక్తి ఆత్మ తాలూకు వైశిష్ట్యాన్ని స్పష్టంగా చూపించటం నవలాకారుడి బాధ్యత అని నేను గట్టిగా నమ్ముతున్నాను" అంటాడు హరూకీ మురకామి. "రచన నా శరీరానికి పొడిగింపు" అంటారు నటాలీ డయాజ్. "మనిషిగా ఉండే ఒక పార్శ్వాన్ని చూపించడం" కోసం రాస్తానంటాడు కజువో ఇషిగురో. కీర్తి కోసం అని విలియమ్ ఫాక్‌నర్ బోల్డుగా చెప్పేయొచ్చు; నాలుగు డబ్బుల కోసం అని ఇంకో రచయిత ఒప్పేసుకోవచ్చు. కానీ ప్రతి రచయితకూ భిన్న కారణం ఉంటుంది. అసలు ఏ కారణమూ ఉండకపోవచ్చు. 'సౌరభములేల చిమ్ము పుష్పవ్రజంబు? చంద్రికలనేల వెదజల్లు చందమామ? ఏల సలిలంబు పారు? గాడ్పేల విసరు? ఏల నా హృదయంబు ప్రేమించు నిన్ను?' అని కృష్ణశాస్త్రి అన్నట్టుగా-- రాయడం అనేది రచయిత సహజ లక్షణం. వాళ్లు రాయగలుగుతారు కాబట్టి రాస్తారు. రాయకుండా ఉండలేరు గనుక రాస్తారు. లోకం మీది ప్రేమతో దాన్ని జనానికి కానుక చేస్తారు.

# సాహసోపేతమేగానీ...



సహనం, ఓర్పు, సంయమనం, ప్రయామం, నిగ్రహం... ఎదుటివారు ఎంతగా రెచ్చ గొడుతున్నా మాట తూలకుండా ప్రశాంతంగా ఉండే స్థితిని చెప్పటానికి ఇలా బోలెడు పదాలున్నాయి. కనీసం ఆర్నెల్లుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిపోయినట్టేనని తరచు చెబుతూవచ్చారు. అందుకు మన దేశంనుంచి ఆశాజనకమైన స్పందన రానప్పుడల్లా రెచ్చిపోయి మాట్లాడారు. పాకిస్తాన్ పౌర, సైనిక అధినేతల్ని నెత్తినెక్కించుకుని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. జమ్మూ--కశ్మీర్ భౌగోళిక చిత్రపటాన్ని పాకిస్తాన్ సంబరపడేలా మార్చేశారు. ఎన్ని చేసినా మన ప్రభుత్వం మౌనంగా ఉండిపోవటం, లేదా ఆచితూచి మాట్లాడటం పనికొచ్చినట్టుంది. ఎట్టకేలకు మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి భారత--అమెరికాల మధ్య ఒక అవగాహన కుదిరింది. మొన్న శనివారం అధికారికంగా ఉమ్మడి ప్రకటన వెలువడింది. అందుకు సంబంధించిన ఒక అమరిక (ఫ్రేమ్‌వర్క్) కూడా రూపొందింది. అంతే... వెనువెంటనే 25 శాతం అదనపు సుంకాలు రద్దయ్యాయి. ఇకపై సుంకాలు 18 శాతానికి మాత్రమే పరిమితమవుతాయని అమెరికా ప్రకటించింది. అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ అనిశ్చితి అలముకున్న తరుణంలో మన దేశం ఈ మాదిరి ఒప్పందానికి సంసిద్ధం కావటం ఒక సాహసోపేతమైన చర్య. అయితే 'ఇల్లలకగానే పండగ కాద'న్నట్టు ఈ ఒప్పందం వాస్తవ రూపం దాల్చేవరకూ ఒకింత ఉత్కంఠ, సంశయం తప్పవు. అటు తర్వాత కూడా దిన దిన గండం ఉండనే ఉంటుంది. అక్కడున్నది ట్రంప్ గనుకే ఈ సమస్య. ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు గమనిస్తే ఇది తెలుస్తుంది. 'భారత్ ఇకపై రష్యా నుంచి చమురు కొనడం ఆపేసి, ఆ ఉత్పత్తులను అమెరికా నుంచే కొంటుందని ఆశిస్తున్నామ'ని అందులో ఉంది. భారత-- రష్యా చమురు వాణిజ్యంపై తమ నిఘా ఉంటుందని కూడా అంటున్నది. ఈ విషయంలో మన దేశం అధికారికంగా ఏమీ చెప్పలేదు. ఉమ్మడి ప్రకటనలోనూ ఆ ప్రస్తావ-నలేదు. కానీ జాతీయ ఇంధన ప్రయోజనాలే మన గీటురాయి అని గతంలో మోదీ అన్నారు. మన వ్యవసాయ, పాడి రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టే ప్రశ్నే లేదని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్ చెబుతున్నారు. అలాగే అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులకు సుంకాలు తగ్గించబోమంటున్నారు. అయితే ఉమ్మడి ప్రకటనలో అమెరికాకు సంబంధించిన అన్ని పారిశ్రామిక సరుకులు, విస్తృతశ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల తగ్గింపు లేదా రద్దు చేయటానికి భారత్ అంగీకరించిందని ఉంది. ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. లేనట్టయితే భారత్ వెనక్కి తగ్గిందని ట్రంప్ యాగీ చేయటంతోపాటు, అదనపు సుంకాలకు సాకుగా ఉపయోగించుకుంటారు. ప్రస్తుత భారత--అమెరికా వాణిజ్యం 13,000 కోట్ల డాలర్ల మేర ఉంది. ఇందులో అమెరికాకు మన ఎగుమతులు 8,500 కోట్ల డాలర్ల వరకూ ఉంటే, అమెరికా నుంచి దిగుమతులు 4,500 కోట్ల డాలర్ల వరకూ ఉన్నాయి. అంటే మనం 4,000 కోట్ల డాలర్ల వాణిజ్య మిగులులో ఉన్నాం. దీన్ని మార్చాలన్నదే ట్రంప్ తాపత్రయం. అందుకే వచ్చే అయిదేళ్లలో అమెరికా నుంచి 50,000 కోట్ల డాలర్ల విలువైన దిగుమతులుండేలా ఒప్పందం నిర్దేశిస్తోంది. ఇంధనం ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు,సాంకేతిక ఉత్పత్తులు, అరుదైన లోహాల వంటివి ఉంటాయంటున్నారు. అంటే ఆ దేశంనుంచి ఏటా అదనంగా వందకోట్ల డాలర్ల అదనపు ఉత్పత్తులు వస్తాయి. అప్పుడు మన వాణిజ్య మిగులు ఆవిరై, లోటులో పడుతుంది. దీన్ని ఏ విధంగా సర్దుబాటు చేస్తారు కార్మికుల అవసరం ఎక్కువుండే మన ఉత్పత్తులకు ఒప్పందం వల్ల భారీ ప్రయోజనం కలిగే అవకాశమైతే ఉంటుంది. ఆ రకంగా దేశంలో ఉపాధి అవకాశాలు మెరుగవు తాయి. ఇక జన్యుమార్పిడి ఆహారం అనారోగ్యహేతువని, ఆ విత్తనాల వల్ల దిగుబడి భారీగా వచ్చినా, అవి వాడిన పంటపొలాల్లో భవిష్యత్తులో దేశీయ విత్తనాలు మొలకెత్తే అవకాశం ఉండదని గతంలో భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఆ విషయంలో సందేహాలన్నీ నివృత్తి చేయాలి. అలాగే తుది ఒప్పందం సమయానికి అవసరమైన మార్పులు, చేర్పులకు ఇరుపక్షాలూ సిద్ధపడే షరతుపైనే ఏ ఒప్పందంపైనైనా సంతకం చేయాలి.

# వన్య ప్రాణుల వలస



ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన ఇళ్ల గడప వరకూ వచ్చేస్తున్నాయి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అడవులను నరికివేయడం, ఖనిజాల వెలికితీత పేరుతో బడా కార్పొరేట్లకు భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ సంఘర్షణ. వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అడవి ప్రదేశం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్క. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి అందరికి తప్పనిసరి, కానీ ఇది మనందరి ఆస్తి కాదు' అంటారు గాంధీజీ. కానీ, మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ... విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. తాజాగా తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు ఆరు రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం... మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల వేగవంతమైన క్షీణతకు దారితీస్తోంది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. 'ఒక ఆకు పడిపోతే ఆ మొక్క నొప్పి పడదా?' అంటారు రామకృష్ణ పరమహంస. అలాగే, ఒక చెట్టు పడిపోయినా ప్రకృతి నొప్పి పడుతుంది. ఇప్పుడు దేశానికి కావాల్సింది సానుభూతి కాదు- అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం. 'ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడాలి' అంటారు పర్యావరణవేత్త రఘుచంద్రన్. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు... బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా... అధికారులకు తెలియజేయాలి. గ్రామాల్లో అవేర్‌నెస్ క్యాంపెయిన్లు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం...అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి.

# విరిసిన సేద్య పద్మాలు!




వ్యవసాయం, పశుపోషణ, సహకార రంగాల్లో విశేష కృషి చేసిన 9 మందికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. వీరిలో ఐదుగురు శాస్త్రవేత్తలు, ముగ్గురు రైతు శాస్త్రవేత్తలు, ఒకరు ప్రముఖ సహకార వేత్త. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఏఆర్ఐ, పూసా) మాజీ సంచాలకులు డా. అశోక్ కుమార్ సింగ్ (బాస్మతి వరి రకాల అభివృద్ధి), జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, మొక్కల రకాలు రైతుల హక్కుల ప్రాధికార సంస్థల మాజీ చైర్మన్ డా. పి.ఎల్. గౌతమ్ (జీవవైవిధ్య పరిరక్షణ చట్టం, రైతుల విత్తన హక్కుల రక్షణ చట్టం రూపశిల్పి), తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయ మాజీ వైస్ చాన్స్‌లర్ డా. కె.రామస్వామి (క్లైమేట్ ఒత్తిళ్లను తట్టుకునే వ్యవసాయ పద్ధతులపై పరిశోధన), రాజేంద్ర ప్రసాద్ సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ డా. జి.ఎల్. త్రివేది (ఈశాన్య రాష్ట్రాల్లో వ్యవసాయాభివృద్ధి), తమిళనాడు వెటర్నరీ యూనివర్సిటీ మాజీ డీన్ డా. ఎన్. పుణ్యమూర్తి (ఎత్నో--వెటర్నరీ మెడిసిన్) పద్మశ్రీకి ఎంపికయ్యారు. వీరితో పాటు రైతు శాస్త్రవేత్తలు దివంగత రఘుపత్ సింగ్ (ఉత్తరప్రదేశ్), జోగేష్ ద్యూరి (అస్సాం), శ్రీరంగ్ దేవబా లాడ్ (మహారాష్ట్ర), దివంగత సహకార వేత్త మామిడి రామారెడ్డి (తెలంగాణ) పద్మశ్రీ 2026 పురస్కారాలకు ఎంపికయ్యారు.

## మాక్స్ చట్టం రూపశిల్పి రామారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమలో సహకార సంఘాల పాత్రను బలోపేతం చేసేందుకు 50 ఏళ్లపాటు పాటుపడిన దార్శనిక సహకార నేత మామిడి రామారెడ్డి(83)కి మరణానంతరం కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రదానం చేయనుంది. అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన స్వగ్రామం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సర్పంచ్‌గా, రాజేంద్రనగర్ సమితి అధ్యక్షుడిగా పనిచేశారు. సహకార సమాఖ్య, కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్‌ల ద్వారా సహకార వ్యవస్థ పటిష్టతకు రాజకీయాలకు అతీతంగా, స్వతంత్ర సహకార వేత్తగా నిబద్ధతతో సేవలందించారు. మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీ (ఎంపీసీఎస్)లను ఏర్పాటు చేశారు. పీఏసీఎస్‌లలో ప్రభుత్వ ప్రత్యక్ష జోక్యాన్ని నిరోధించేందుకు జాతీయ స్థాయిలో ఉద్యమించి, చట్ట సవరణ సాధించారు. 1995లో మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ(మాక్స్) చట్టం రూపకల్పనలో రామారెడ్డి కీలకపాత్ర పోషించారని 5 దశాబ్దాలుగా రామారెడ్డితో కలసి నడుస్తున్న సహకార ధర్మపీఠం వ్యవస్థాపక ధర్మకర్త సంభారపు భూమయ్య 'సాక్షి సాగుబడి'తో చెప్పారు. సహకార రంగంలో పద్మశ్రీ పురస్కారాన్ని గెల్చుకున్న తొలి నేత రామారెడ్డి కావటం సంతోషదాయకమన్నారు. ముఖ్యంగా మహిళల నేతృత్వంలోని సహకార సంస్థలను, స్వయం సహాయక బృందాలను ఇతోధికంగా ప్రోత్సహించారు. వరంగల్, కరీంనగర్ ప్రాంత మహిళా సహకార డెయిరీ ఏర్పాటులో చోదక శక్తిగా నిలిచారని ఆయన తెలిపారు.

## దూరదృష్టి గల నేత: ఎన్‌డీడీబీ

సహకార సంస్థలను బలోపేతం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన దూరదృష్టి గల నాయకుడు మామిడి రామారెడ్డి పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక కావటం హర్షణీయమని జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డు (ఎన్‌డీడీబీ) పేర్కొంది. సహవికాస -- సహకార అభివృద్ధి ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారతపై బలమైన దృష్టితో తెలంగాణ అంతటా గ్రామీణ జీవనోపాధి అవకాశాలను కల్పించారు. సహకార చట్టాలను రూపొందించడంలో, జాతీయ స్థాయి విధాన సంస్కరణల్లో కీలక పాత్ర పోషించారు. వేలాది మంది సభ్యుల యాజమాన్యంలోని స్వావలంబనతో కూడిన సహకార సంస్థలను ఆయన వారసత్వం విశ్వాసం, గౌరవం, స్థిరమైన గ్రామీణాభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళుతుందని ఎన్‌డీడీబీ ఆకాంక్షించింది.

## శ్రీరంగ్ దేవబా లాడ్ (మహారాష్ట్ర)

వ్యవసాయ ఆవిష్కరణలతో ప్రసిద్ధి చెందిన రైతు శాస్త్రవేత్త శ్రీరంగ్ దేవబా లాడ్ (మహారాష్ట్ర). పత్తి ఉత్పత్తిని పెంచే 'దాదా లాడ్ పద్ధతి'ని ఆయన అభివృద్ధి చేసినందుకు పద్మశ్రీ అందుకోనున్నారు. అధిక సాంద్రతలో పత్తి విత్తటం, మొక్కను 3 దశల్లో కొమ్మలు, పిలకలను కత్తిరించటం ద్వారా దిగుబడిని పెంచటం దాదా లాడ్ టెక్నిక్ ప్రత్యేకత. పత్తి పంట కాలాన్ని కుదించటం ద్వారా గులాబీ పురుగు బెడద నష్టాన్ని నివారించటం మరో ప్రయోజనం. నాగపూర్‌లోని కేంద్రీయ పత్తి పరిశోధనా సంస్థ (సీఐసీఆర్) లాడ్ టెక్నిక్‌లో ప్రయోజకత్వాన్ని గుర్తించి, అధికారికంగా రైతులకు సిఫారసు చేయటం విశేషం. వర్షాధార, నీటిపారుదల సాగు పద్ధతుల్లోనూ సీఐసీఆర్ విస్తృత స్థాయిలో క్షేత్ర ప్రయోగాలు జరిపింది. ఈ టెక్నిక్ ద్వారా సగటున 48 నుంచి 76% వరకు పత్తి దిగుబడి పెరిగినట్లు రుజువైందని సీఐసీఆర్ ప్రకటించింది.

## రఘుపత్ సింగ్ (ఉత్తరప్రదేశ్)

మొరాదాబాద్ జిల్లాలోని బిలారి ప్రాంతానికి చెందిన అభ్యుదయ రైతు రఘుపత్ సింగ్‌కు మరణానంతరం పద్మశ్రీ అవార్డు ప్రదానం చేయనున్నారు. 55 పైగా అంతరించిపోతున్న కూరగాయల వంగడాలను సంరక్షించి రైతులకు తిరిగి పరిచయం చేశారు. దాదాపు 100 కొత్త రకాలను అభివృద్ధి చేశారు.

## జోగేష్ ద్యూరి (అస్సాం)

ముగా పట్టు పరిరక్షణలో కీలక పాత్ర పోషించిన జోగేష్ ద్యూరి పద్మశ్రీని అందుకోనున్నారు. ఆయన కృషి వేలాది గ్రామీణ కుటుంబాల ఆదాయాన్ని పెంచింది. ముగా పట్టుకు ప్రపంచ గుర్తింపు తెచ్చిపెట్టింది.

# ఏఐ రేసులో భారత్.. మూడేళ్లలో రూ.6 లక్షల కోట్లు!

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో ప్రపంచ దేశాల మధ్య పోటీ వేగంగా పెరుగుతున్న వేళ.. పెట్టుబడుల పరంగా భారత్ కూడా ఈ రేసులో ముందంజలోనే ఉందని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వెల్లడించింది. 2010 నుంచి 2024 వరకు ఏఐలో అత్యధిక పెట్టుబడులు (జీడీపీలో శాతంగా లెక్కించినప్పుడు) పెట్టిన 11 దేశాల జాబితాలో భారత్‌కు 8వ స్థానం దక్కింది. మరోపక్క.. ఏఐ మనదేశ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా తెలిపింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి సుమారు రూ.50 లక్షల కోట్లు అదనంగా చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇటీవల దావోస్‌లో.. ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బెయిన్ అండ్ కంపెనీతో కలిసి వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఓ శ్వేత పత్రం విడుదల చేసింది. దాని ప్రకారం..




2010 నుంచి 2024 వరకు ఏఐలో పెట్టుబడుల పరంగా అమెరికా, సింగపూర్, దక్షిణ కొరియా, చైనా తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఇదే సమయంలో.. భారత్‌లో ఏఐ పెట్టుబడులు జీడీపీలో 1.2 నుంచి 1.8 శాతం వరకు ఉన్నాయి. అమెరికాలో ఇది రికార్డు స్థాయిలో 3.4 నుంచి 5.1 శాతం, సింగపూర్‌లో 3.1 నుంచి 4.6 శాతం వరకు ఉంది.

## అమెరికా, చైనా దూకుడు

2010--2024 మధ్య కాలంలో ఏఐ రంగంలో పెట్టుబడులు ఏడాదికి సగటున 33 శాతం చొప్పున పెరిగాయని శ్వేతపత్రం తెలిపింది. ఏఐ రంగం అత్యంత ఖరీదైనదనీ, భారీగా పెట్టుబడులు అవసరమైనప్పటికీ తక్షణ లాభాలపై స్పష్టత లేదని పేర్కొనడం విశేషం. కానీ, అమెరికా, చైనా ఈ రంగంలో భారీ పందాలు కాస్తున్నాయి. 2010 నుంచి ఇప్పటివరకు పెట్టిన మొత్తం ఏఐ పెట్టుబడుల్లో 65 శాతం ఈ రెండు దేశాలదే కావడమే అందుకు నిదర్శనం.

## మూడేళ్లలో రూ. 6 లక్షల కోట్లు

భారత్‌లో వచ్చే మూడేళ్లలో రూ.6.14 లక్షల కోట్లకుపైగా ఏఐ పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చనున్నాయని వరల్డ్ ఎకనమిక్ ఫోరం అంచనా వేసింది. అలాగే ఏఐకి అవసరమైన అధునాతన చిప్‌లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, హార్డ్‌వేర్ రంగంలో పెట్టుబడులు ఏటా 15 నుంచి 25 శాతం వరకు పెరిగే అవకాశముందని తెలిపింది.

## ఆర్థిక వ్యవస్థకూ ఊతం

భారత్ ఆర్థిక వ్యవస్థకు ఏఐ భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా అంచనా వేసింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి రూ.50 లక్షల కోట్లకుపైగా అదనంగా వచ్చి చేరే అవకాశం ఉందని వెల్లడించింది. వ్యవసాయం, విద్య, ఇంధనం, ఆరోగ్యం, తయారీ రంగాల్లో ఏఐ వినియోగం వేగంగా పెరిగితే ఈ వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంది. 2050 నాటికి 160 కోట్ల జనాభాకు ఆహారం అందించాలంటే వ్యవసాయ ఉత్పత్తిని 70 శాతం వరకు పెంచాల్సి ఉంటుందని, దీనికి డిజిటల్ సాంకేతికతలు, ముఖ్యంగా ఏఐ అవసరమని పేర్కొంది. అలాగే విద్య, వైద్య రంగాల్లోనూ ఏఐ కీలకపాత్ర పోషించనుందని వివరించింది.

# భారత టెక్ రంగానికి భారీ ఊతం




భారత దేశాన్ని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ జనవరి 2025లో ప్రకటించిన పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణ (ఆర్‌డీఐ) పథకం 2026-27 ఆర్థిక సంవత్సరంలో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏకంగా రూ.1 లక్ష కోట్ల నిధిని సిద్ధం చేస్తోంది.

నిధుల కేటాయింపు.. పురోగతి

గత బడ్జెట్‌లో ఈ పథకం కోసం రూ.20,000 కోట్లు కేటాయించి నప్పటికీ సవరించిన అంచనాల ప్రకారం కేవలం రూ.3,000 కోట్లు మాత్రమే వినియోగంలోకి వచ్చాయి. అయితే తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.20,000 కోట్లను మూలధన వ్యయం కింద కేటాయించింది. సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంకి కేటాయించిన మొత్తం రూ.28,049 కోట్లలో అధిక భాగం ఈ పథకానికే దక్కడం విశేషం.

## ఈ పథకం అమలుకు సంబంధించి కొన్ని అంశాలు..

అక్టోబర్ 11న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ పథకానికి సంబంధించిన నిబంధనలు, పాలన నిర్మాణానికి ఆమోదం తెలిపింది. 'అనుసంధాన్' నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ కింద ప్రాథమికంగా నిధిని ఏర్పాటు చేశారు. సెకండ్ లెవల్ ఫండ్ మేనేజ్‌మెంట్(ఎస్ఎల్ఎఫ్ఎం) నియామక ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డ్ (టీడీబీ), బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బైరాక్)లు ఇప్పటికే నామినేషన్ ప్రాతిపదికన మేనేజర్లుగా నియమితులయ్యాయి.

## పథకం ప్రధాన ఉద్దేశం

ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా డీప్-టెక్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే ఈ ఆర్‌డీఐ పథకం లక్ష్యం. ఈ విభాగంలోని కంపెనీలకు చాలా తక్కువ లేదా సున్నా వడ్డీతో దీర్ఘకాలిక రుణాలు అందిస్తారు. స్టార్టప్‌ల్లో నేరుగా పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంటుంది. అయితే, ఈ పథకం ద్వారా గ్రాంట్లు లేదా స్వల్పకాలిక రుణాలు మంజూరు చేయరని గమనించాలి. ఈ పథకంలో భాగంగా నేషనల్ క్వాంటం మిషన్, సెమీకండక్టర్ ల్యాబ్ (మొహాలీ), ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0, ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ, నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్ వంటివాటికి నిధులు కేటాయించనున్నారు.

## సెమీకండక్టర్ రంగానికి బూస్ట్

భారతదేశాన్ని సెమీకండక్టర్ తయారీ కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం రూ.8,000 కోట్లను 'మోడిఫైడ్ ప్రోగ్రామ్ ఫర్ సెమీకండక్టర్స్' కోసం కేటాయించింది. గతేడాది ఇది రూ.7,000 కోట్లుగా ఉంది. అయితే, భారీ ఎలక్ట్రానిక్స్ తయారీకి ఇచ్చే పీఎల్ఐ పథకానికి కేటాయింపులను రూ.8,885 కోట్ల నుంచి రూ.1,345 కోట్లకు తగ్గించడం గమనార్హం. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే 2026 నాటికి భారత టెక్, రీసెర్చ్ రంగం కొత్త పుంతలు తొక్కేందుకు సిద్ధంగా ఉందని అర్థమవుతోంది.

# భారత తుదిజట్టు ఇదే.. సిరాజ్‌పై వేటు తప్పదు!

సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్-2026 ఆరంభ మ్యాచ్‌లో టీమిండియా స్థాయికి తగ్గట్లు ఆడలేకపోయింది. పసికూన అమెరికా పటిష్ట భారత జట్టుకు కఠిన సవాలు విసిరింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాట్ ఝులిపించడం.. బౌలర్లు రాణించడంతో టీమిండియా ఊపిరి పీల్చుకుంది.

## సూర్యకుమార్ ధనాధన్

ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లలో ఇషాన్ కిషన్ (20) ఫర్వాలేదనిపించగా.. అభిషేక్ శర్మ అనూహ్య రీతిలో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. మిగిలిన వారిలో తిలక్ వర్మ (25) ఫర్వాలేదనిపించగా.. సూర్యకుమార్ యాదవ్ మెరుపు ఇన్నింగ్స్ (49 బంతుల్లో 84 నాటౌట్)తో జట్టును ఆదుకున్నాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది టీమిండియా. లక్ష్య ఛేదనలో భారత బౌలర్లు ముఖ్యంగా మొహమ్మద్ సిరాజ్ ఆదిలోనే వికెట్లు తీసి అమెరికాను కష్టాలోకి నెట్టాడు. ఓపెనర్లు ఆండ్రీస్ గౌస్ (6), సాయితేజ ముక్కామల్ల (2)ల వికెట్లను సిరాజ్ పడగొట్టగా.. కెప్టెన్ మోనాంక్ పటేల్ (0)ను అర్ష్‌దీప్ సింగ్ డకౌట్‌గా వెనక్కి పంపాడు.

## రాణించిన సిరాజ్

మొత్తంగా సిరాజ్ మూడు, అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తి ఒక వికెట్ పడగొట్టాడు. తద్వారా 20 ఓవర్లలో అమెరికాను 132-8 పరుగులకే పరిమితం చేసి టీమిండియా 29 పరుగుల తేడాతో గెలిచింది. ఇక రెండో మ్యాచ్‌లో గురువారం ఢిల్లీ వేదికగా నమీబియాతో టీమిండియా తలపడనుంది.

## వాషింగ్టన్ సుందర్ అందుబాటులోకి

ఈ మ్యాచ్‌కు ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ అందుబాటులోకి వచ్చాడు. అయితే, అతడికి తుదిజట్టులో చోటు దక్కడం కష్టమేనని టీమిండియా మాజీ కోచ్ సంజయ్ బంగర్ అన్నాడు. అదే విధంగా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రాకతో సిరాజ్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు ఉండదని అభిప్రాయపడ్డాడు.

## సిరాజ్‌పై వేటు తప్పదు

కాగా హర్షిత్ రాణా గాయపడటంతో అనూహ్య రీతిలో సిరాజ్ వరల్డ్‌కప్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక అమెరికాతో మ్యాచ్‌కు ముందు బుమ్రా జ్వరంతో బాధపడిన కారణంగా ఏకంగా తుదిజట్టులోకి వచ్చే గోల్డెన్ ఛాన్స్ రాగా.. మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. అయితే, బుమ్రా తిరిగి వస్తే మాత్రం సిరాజ్‌పై వేటు తప్పదని బంగర్ అన్నాడు. నమీబియాతో మ్యాచ్ నేపథ్యంలో భారత తుదిజట్టు కూర్పు గురించి మాట్లాడుతూ.. "వాషింగ్టన్ సుందర్ పూర్తిగా కోలుకుని జట్టుతో చేరడం శుభసూచకం. అతడి నైపుణ్యాలపై టీమిండియా యాజమాన్యానికి గట్టి నమ్మకం ఉంది. టోర్నీ ఆరంభం నుంచి అందుబాటులో లేకపోయినా అతడిని జట్టులో కొనసాగించడం ఇందుకు నిదర్శనం. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా వాషీకి ఆ ప్రాధాన్యం ఉంటుంది. అయితే, ఢిల్లీలో జరిగే మ్యాచ్‌లో వాషీ తుదిజట్టులోకి రాలేదు. ఇక బుమ్రా తిరిగి వస్తాడు కాబట్టి ఫామ్‌లో ఉన్న సిరాజ్‌ను పక్కనపెట్టక తప్పదు" అని సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు.




ఇదిలా ఉంటే.. ఓపెనర్‌గా సంజూ శాంసన్‌ను తప్పించిన యాజమాన్యం.. అతడి స్థానంలో ఇషాన్‌ను తీసుకువచ్చింది. మున్ముందు మ్యాచ్‌లలోనూ అతడినే ఓపెనర్‌గా కొనసాగించే అవకాశం ఉంది.

## నమీబియాతో మ్యాచ్‌కు భారత తుదిజట్టు అంచనా

ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, శివం దూబే, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా/మొహమ్మద్ సిరాజ్.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499